ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phones: Editorial—72127
Office: Three Lines—72128
Regd. No. R/SD-6
ఉదయం •
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాజువల్	249 సెం. మీ. వరకు	సెం. మీ	18 4.40
కంట్రాక్టు	250 సెం. మీ.	12 నెలలకు	8.80
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు			5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.			4.40
స్పాన్సర్డ్, క్యాజువల్			88.00
కంట్రాక్టు 120 స్పాన్సర్డ్ 12 నెలలకు			27.50

(సర్చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

రాష్ట్రంలో రాష్ట్రంలో
మన్నికకు గుర్తుంచుకోండి
గణేష్
రోలింగ్ షట్టర్స్
తయారు చేయబడును
గణేష్ రోలింగ్ షట్టర్స్
అండ్ ఇంజినీరింగ్ వర్క్స్
నం. 1024 జామిఘాట్, సికింద్రాబాద్-3 ఫోన్: 77757

113226

నంపుటి : 14 సంచిక 311 • సికిందరాబాద్ 18—8—1974 ఆదివారం • 4 పేజీలు : 18 పైసలు

16 కోట్ల మేర రాష్ట్ర ప్రభుత్వ రుణం జారీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 16 కోట్ల 36 లక్షల రూపాయల మేర నేడు రుణ పత్రాలను జారీచేసింది.

పది సంవత్సరాల పాటు ఉండే ఈ రుణాలపై సంవత్సరానికి అరు శాతం వడ్డీ లభిస్తుంది.

ఈ నెల 27 నుంచి 31 వరకు రుణాల సేకరిస్తారు. మందుపాయల రుణానికి 99 రూపాయలు చెల్లించినట్లయితే రుణపత్రాలు తీసుకోవచ్చు.

స్వరణ్ సింగ్, అరబ్ రాయబారుల గౌరవార్థం విందు

హైదరాబాద్, ఆగస్టు 17 (పి టి ఐ)

"భారత ఆంక్షలు మైత్రి సంఘీభావ దినం" సందర్భంగా నగరానికి వచ్చిన అరబ్ దేశాల రాయబారుల బృందానికి కేంద్ర మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ గౌరవార్థం "రిక్లాస్" కాపికల్ మేనేజ్‌మెంట్ సంస్థ రాత్రి సికిందరాబాద్ క్లబ్‌లో విందు జరిగింది.

డక్కన్ కాపికల్ మేనేజింగ్ ఎడిటర్ శ్రీ కె. ఆర్. పట్టాభిరామ్, జనరల్ మేనేజర్ శ్రీ కె. ఆర్. విష్ణు టెక్నికల్ అడ్వైజర్, పార్టనర్ శ్రీ కె. ఆర్. గోవిందరాజ్ పట్నాయక్, స్వరణ్ సింగ్ అరబ్ దేశాల రాయబారులు, కేంద్ర ఉప మంత్రి శ్రీ కె. వెంకటస్వామి తదితరులు అతిథులను ఆత్మీయంగా స్వాగతించారు.

వ్యాపారవేత్తలు శ్రీ వి. కె. రాజు, ఎం. పి శ్రీ అబ్బాస్ అలీ ఖాన్ సాంకేతిక పరిజ్ఞాన ప్రచారకులు, పలువురు ప్రముఖులు విందుకు హాజరయారు.

శ్రీ స్వరణ్ సింగ్ నేడు ఇక్కడికి వచ్చారు. రేపు ఆయన పెద్ద సభలలో ప్రసంగిస్తారు.

రాష్ట్రపతి ఎన్నికలో 90 శాతం పోలింగ్

రాష్ట్రపతి పదవికి ఎన్నిక పోలింగ్‌లో నియోజకవర్గ సభ్యులలో (పార్లమెంట్ కాలేజ్) 90 శాతం శనివారం నాడు వోటు చేశారు. 1950లో భారతదేశం రిపబ్లిక్‌గా ఏర్పడినప్పటి నుండి నేడు పర్యాయం జరిగిన ఈ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఫక్రుద్దీన్ అహమద్‌కు ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ తిరిట్ కుమార్ చౌధురికి ముఖాముఖి పోటీ జరిగింది.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఫక్రుద్దీన్ అహమద్ విజయం తథ్యమని తేలిపోవడంతో కాంగ్రెసేతర పక్షాలు పిలిచి పిచ్చినప్పుడు 1969 నాటి రాష్ట్రపతి ఎన్నిక సమయం నాటి పటుదల ఆసక్తి ఈసారి కానరాలేదు.

తమ అభ్యర్థి విజయం గురించి అవకాశమైన విశ్వాసం ఉన్నా, అత్యధిక సంఖ్యలో వోట్లు సాధించడం ద్వారా ఘన విజయంగా చాటుకోవడానికి కాంగ్రెస్‌పార్టీ సభ్యులు పట్టుదలతో కృషిచేశారు. అలాగే వోటు కేవలం నామమాత్ర మనిపించుకోకుండా చేయడానికి ప్రతిపక్షాల వారు కూడా తమ అభ్యర్థికి పిలిపిన్న వోటు సంపాదించాలని యత్నించారు.

రాష్ట్రపతి ఎన్నికలో అర్హత గల సభ్యుల సంఖ్య 744 మంది. వారిలో ఇద్దరు ఉపయ సభల ఎన్నికైన సభ్యులతోను, మొత్తం 240 మంది రిపబ్లిక్ రాష్ట్రాల విధానసభల సభ్యులతోను కూడిఉన్నారు. విధానసభల మొత్తం సభ్యుల సంఖ్య 3654 అందులో రద్దయిన గుజరాత్ విధానసభ సభ్యుల సంఖ్య 189 మొత్తం 222 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అదికాక మరి 17 మంది సభ్యులు వోటింగ్ అర్హత కోల్పోయారు.

710 మంది పార్లమెంటు సభ్యులు పదవీకాలపు ఎన్నికల వోటు చేయడానికి ఉదయం 10 గంటలకు ఢిల్లీలో పార్లమెంటు భవనంలో పోలింగ్ ప్రారంభమైనది. వివిధ రాష్ట్రాల విధానసభల సభ్యులతోను కూడిఉన్నారు. విధానసభల మొత్తం సభ్యుల సంఖ్య 3654 అందులో రద్దయిన గుజరాత్ విధానసభ సభ్యుల సంఖ్య 189 మొత్తం 222 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అదికాక మరి 17 మంది సభ్యులు వోటింగ్ అర్హత కోల్పోయారు.

710 మంది పార్లమెంటు సభ్యులు పదవీకాలపు ఎన్నికల వోటు చేయడానికి ఉదయం 10 గంటలకు ఢిల్లీలో పార్లమెంటు భవనంలో పోలింగ్ ప్రారంభమైనది. వివిధ రాష్ట్రాల విధానసభల సభ్యులతోను కూడిఉన్నారు. విధానసభల మొత్తం సభ్యుల సంఖ్య 3654 అందులో రద్దయిన గుజరాత్ విధానసభ సభ్యుల సంఖ్య 189 మొత్తం 222 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అదికాక మరి 17 మంది సభ్యులు వోటింగ్ అర్హత కోల్పోయారు.

ఢిల్లీలో ఉదయం 10 గంటలకు పార్లమెంటు సభ్యులు, అస్సామ్, ఇతర ప్రదేశ్‌లకు చెందిన శాసన సభ్యులు వోటు చేశారు. 8 మంది కమ్యూనిస్టు సభ్యులు, 8 మంది ముస్లిమ్ లీగ్ సభ్యులు వోటు చేయలేదు.

హర్యానా, హిమాచల్ ప్రదేశ్‌లలోనూ శాంతం వోటు పోలైనట్లు సమాచారం అందినది.

ఢిల్లీలో ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి అభ్యర్థులలో ముఖ్యులు తుల తదితరులు మొదట గంటలోనే వోటు చేశారు. మధ్యాహ్నం అయ్యేసరికే వోటింగ్ బాగా పరగు అయింది.

కమ్యూనిస్టుపార్టీ ముసిలింగంకు చెందిన సభ్యులు మాత్రం తమ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పోలింగ్‌లో పాల్గొనలేదు. అస్వస్థతవల్ల విదేశాలకు వెళ్ళినందువల్ల మరి కొందరు వోటు చేయలేదు. అస్వస్థులుగా ఉండి కూడా పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ కె గోపాలన్ తిరువంతపురం నుండి వచ్చి వోటు చేసారు. శ్రీ గోపాలన్ వెంట ఆయన సతీ వచ్చారు.

వోటు చేయని వారిలో పార్లమెంటు సభ్యుడు మాజీ రక్షణమంత్రి శ్రీ వి కె కృష్ణమేనన్ పేర్కొనవలసి ఉన్నది.

పాట్నాలో రిటర్నింగ్ ఆఫీసర్ ఉన్న ఐదు శాసన సభ్యులను వోటు చేయించడానికి విధానసభకు పోలీసు కాపలాతో తీసుకువచ్చారు.

ఢిల్లీలో ఉదయం 10 గంటల నుండి పార్లమెంటు సభ్యులు, అస్సామ్, ఇతర ప్రదేశ్‌లకు చెందిన శాసన సభ్యులు వోటు చేశారు. 8 మంది కమ్యూనిస్టు సభ్యులు, 8 మంది ముస్లిమ్ లీగ్ సభ్యులు వోటు చేయలేదు.

హర్యానా, హిమాచల్ ప్రదేశ్‌లలోనూ శాంతం వోటు పోలైనట్లు సమాచారం అందినది.

ఢిల్లీలో ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి అభ్యర్థులలో ముఖ్యులు తుల తదితరులు మొదట గంటలోనే వోటు చేశారు. మధ్యాహ్నం అయ్యేసరికే వోటింగ్ బాగా పరగు అయింది.

కమ్యూనిస్టుపార్టీ ముసిలింగంకు చెందిన సభ్యులు మాత్రం తమ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పోలింగ్‌లో పాల్గొనలేదు. అస్వస్థతవల్ల విదేశాలకు వెళ్ళినందువల్ల మరి కొందరు వోటు చేయలేదు. అస్వస్థులుగా ఉండి కూడా పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ కె గోపాలన్ తిరువంతపురం నుండి వచ్చి వోటు చేసారు. శ్రీ గోపాలన్ వెంట ఆయన సతీ వచ్చారు.

వోటు చేయని వారిలో పార్లమెంటు సభ్యుడు మాజీ రక్షణమంత్రి శ్రీ వి కె కృష్ణమేనన్ పేర్కొనవలసి ఉన్నది.

పాట్నాలో రిటర్నింగ్ ఆఫీసర్ ఉన్న ఐదు శాసన సభ్యులను వోటు చేయించడానికి విధానసభకు పోలీసు కాపలాతో తీసుకువచ్చారు.

అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17

రాష్ట్ర విధానసభ సమావేశాలు నేడు నిరవధికంగా వాయిదా పడినాయి.

విధానసభ బడ్జెట్ సమావేశాలు ఆరు భత్యపడిన పార్టీలు 45 రోజుల పాటు జరిగాయి. బడ్జెట్‌ను, 9 శాఖలను ఆమోదించారు.

వరద మంది సభ్యులకు రాష్ట్ర విధానసభలో వివిధ పార్టీల అభిప్రాయాలు ఘాటుగా వివిధ రూపాలలో ఉన్నాయని స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ 218 సోషలిస్టు డిమాక్రాట్ పార్టీ (11) సి. పి. ఐ. ఆంధ్ర సభకు పోగెసిలీ పోగెసిలీ డెమొక్రాట్స్ పోగెసిలీ పార్టీ 8 పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ ముస్లిమ్ లీగ్ ఇతర పార్టీలు ముస్లిమ్ 2 కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు 1 రిపబ్లికన్ పార్టీ 1 అంగీకరించినట్లు-28 వ్యతిరేకించినవారు-8

కేరళలో సి.పి.ఐ.తో పొత్తును కొనసాగించడానికి నిర్ణయం

చర్చలకై స్థానిక కాంగ్రెస్ నాయకులను ఢిల్లీకి రప్పించే సూచన: పార్లమెంటరీబోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 17 (పి టి ఐ).

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పార్టీ అధ్యక్షులు శ్రీ దేవరాజ్ అర్స్ కేరళ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితి సమగ్రంగా చర్చించి దిద్దుబాటు చర్యలు తీసుకోవడానికి వీలుగా ఆ రాష్ట్రానికి చెందిన నాయకులను ఢిల్లీకి రప్పించే సూచనను పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

కేరళలో యు.డి.ఎఫ్. నుండి సి.పి.ఐ. మద్దతు ఉపసంహరించుకోవడం వల్ల ఆ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితి గురించి పార్టీ అధ్యక్షులు శ్రీ దేవరాజ్ అర్స్ ఆధ్వర్యంలో సమావేశమైన పార్లమెంటరీ బోర్డు చర్చించింది.

కేరళ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులతో మాట్లాడటానికి కేరళ పి.సి.సి. యు.డి.ఎఫ్. కాంగ్రెస్ నాయకులను అక్కడికి రప్పిస్తారు.

కొద్ది సూచనలు కితం పరాన్ శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ కామరాజ్‌తో జరిపిన చర్చల దృష్ట్యా తమిళనాడు పుదుచ్చేరి రాష్ట్రాల పరిస్థితి గురించి చర్చించారు.

శ్రీ కామరాజ్ ఆయన పార్టీ సభ్యులు రాష్ట్రపతి పదవికి ప్రతిపక్షాల అభ్యర్థికి అనుకూలంగా వోటు చేయడానికి నిర్ణయించుకున్నందుకు కాంగ్రెస్ నాయకులలో కొంత నిరాశ కలిగింది. కాంగ్రెస్ పార్టీలో సమస్యలు గురించి మాట్లాడిన శ్రీ దేవరాజ్ అర్స్ ఈ విషయంలో తమ పార్టీ నిర్ణయాన్ని వారు పరిశీలించినట్లు కాంగ్రెస్ నాయకులకు తెలియజేసారు.

శ్రీ అగ్గిరవిరామ్ సమావేశానికి హాజరు కాకపోవడం పట్ల బిహార్ పనిసీతి చర్చకు రాలేదు. బిహార్ వరదల గురించి మాత్రం మాటాడారు. ప్రభుత్వ అవసరం ఉన్నట్లు గ్రహించినట్లయితే రాష్ట్రాల పరిస్థితి గురించి చర్చిస్తారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ యు ఎస్ పి మొదలైన వారితోనూ కాంగ్రెస్ సభ్యులు చేర్చడంచేయవలసిన వారి దరఖాస్తులు పరిశీలించాలని కూడా నిర్ణయం గ్రహించారు.

త్రిపురలో కాంగ్రెస్ అడ్హాక్ కమిటీ ఏర్పాటుచేయడానికి అక్కడి నాయకులతో మాటాడేందుకు ఏ.ఐ.సి.సి. పరిశీలన కార్యదర్శి శ్రీమతి పూర్ణిమా ముఖర్జీ త్రిపురా వెళ్ళారు.

శ్రీ మతి ఇందిరాగాంధీతోపాటు శ్రీ కామరాజ్ డి.కె. శ్రీ సి సుబ్రహ్మణ్యం, శ్రీ వి.వి. గిరి కూడా సమావేశంలో పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల నిర్వహణలో విద్యార్థులకు భాగస్వామ్యం

నూతన విధానంపై మంత్రి భాష్యం వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17

మెడికల్ ఇంజనీరింగ్ కాలేజీలలోనూ ఉదితర వృత్తి విద్యాకళాశాలలోనూ చదువుకొంటున్న సాంఘిక సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులందరికీ హాస్టల్ వార్డెన్లు లోబడకుండా స్వేచ్ఛగా వివిధ పదవులకు ఎన్నికలు జరిపేటట్లు ఏర్పాటు చేయడం దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ ఇదే మొదటిది. సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ బాష్టం శ్రీరామమూర్తి అన్నారు.

ప్రభుత్వం హాస్టళ్ల నిర్వహణ సక్రమంగా సాగేటట్టు చూడగలదని హాస్టళ్ల డబ్బు దుర్వినియోగం కాకుండా తూడగలదని మంత్రి ఆయనతో పాటు ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు మధ్యన జోక్యం లేనుకొని అన్నారు.

ప్రభుత్వం సాంఘిక సంక్షేమ హాస్టళ్లను రద్దుచేయ లేదని హాస్టళ్ల మేనేజ్ మెంట్‌ను ప్రభుత్వం నుండి నిర్వాహకులను ఇదివరకే తేలినదనం కూడా సరికాదని యూనివర్సిటీ స్థాయిలో విద్యార్థులు పాల్గొన్నట్లే హాస్టళ్ల నిర్వహణలో విద్యార్థులు పాలొన గలరని మంత్రి శ్రీ బాష్టం శ్రీరామమూర్తి అన్నారు.

ప్రతి హాస్టల్ విద్యార్థికీ మొత్తం తర్వులు నెలకు 80 రూపాయలకు హెచ్చించినట్లు మంత్రి తెలిపారు. మొత్తం రీజనల్ హాస్టళ్లలో 4910 మంది విద్యార్థులున్నారు. మరి 1500 మంది విద్యార్థులకు చోటు కల్పించాలని నిర్ణయం జరిగింది. వాలీకలకోసం మరి 17 హాస్టళ్ళు నెలకొల్పనున్నట్లు మంత్రి తెలియజేశారు.

వృత్తివిద్యా కళాశాలలో చేర్చడానికి కొత్తగా విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన దు శిక్షణ కార్యక్రమాన్ని కూడా పూర్తి అయినట్టు నాయని రాష్ట్రాలు ఈ పథకంకోసం కేటాయించిన మొత్తం కూడా మంత్రి తెలిపారు.

శ్రీ వంకా సత్యనారాయణ వర్మ వారం క్రితం హాస్టళ్ల నిర్వహణలో ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోవడానికి ముందు విద్యార్థుల అభిప్రాయం తెలుసుకోవలసిందన్నారు.

శ్రీ మూర రాజు ప్రభుత్వం అనవసరమైన హాస్టళ్ల తరిలే పరిస్థితిలో లేదు. కాలేజీ ప్రైవేటు హాస్టళ్లను అనుమతించాలన్నారు. హాస్టళ్లలో తిండి దొరక్క చాలా మంది చదువులు మానేశారన్నారు. ఇచ్చిన డబ్బు చాలదన్నారు.

శ్రీ కుదిపూడి సుధాకర్‌రావు కాంగ్రెస్ విద్యార్థులకే హాస్టళ్ల వసతిగృహాలు దూచుకొన్నారనడం కంటే ప్రభుత్వం కొత్త హాస్టళ్లను తెరవవలసిందన్నారు.

శ్రీ కోటారెడ్డి (సి.పి.ఎం.) కొత్తహాస్టళ్ల తెరవాలన్నారు.

శ్రీ ఎం. అనాదాన్ (కాం) యూరోపియన్ స్థితిని కొనసాగించడం గురించి అన్నారు.

శ్రీమతి జి శుభ్రదేవి సాంఘిక సంక్షేమ హాస్టళ్లపట్ల ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య ధోరణి నిరసించి విమర్శించారు. కాలేజీ విద్యార్థికి 80 రూపాయలు ఏ విధంగా సరిపోతాయని ఆమె అన్నారు. కాలేజీ విద్యార్థులకు అన్ని ఖర్చుల కింద, 80 రూపాయలే ఇవ్వడం దారుణమని ఆమె అన్నారు. శ్రీ సి వి కె రావు (ఐ.ఎన్.సి) పేదవిద్యార్థులకు సహాయం చేసే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు అని అన్నారు.

శ్రీ ఎన్. వెంకటరావు (ఇండి) శ్రీ కె రంగదాసు (ఎస్ డి ఎఫ్) ప్రభృతులు కూడా పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల నిర్వహణలో విద్యార్థులకు భాగస్వామ్యం

నూతన విధానంపై మంత్రి భాష్యం వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17

మెడికల్ ఇంజనీరింగ్ కాలేజీలలోనూ ఉదితర వృత్తి విద్యాకళాశాలలోనూ చదువుకొంటున్న సాంఘిక సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులందరికీ హాస్టల్ వార్డెన్లు లోబడకుండా స్వేచ్ఛగా వివిధ పదవులకు ఎన్నికలు జరిపేటట్లు ఏర్పాటు చేయడం దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ ఇదే మొదటిది. సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ బాష్టం శ్రీరామమూర్తి అన్నారు.

ప్రభుత్వం హాస్టళ్ల నిర్వహణ సక్రమంగా సాగేటట్టు చూడగలదని హాస్టళ్ల డబ్బు దుర్వినియోగం కాకుండా తూడగలదని మంత్రి ఆయనతో పాటు ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు మధ్యన జోక్యం లేనుకొని అన్నారు.

ప్రభుత్వం సాంఘిక సంక్షేమ హాస్టళ్లను రద్దుచేయ లేదని హాస్టళ్ల మేనేజ్ మెంట్‌ను ప్రభుత్వం నుండి నిర్వాహకులను ఇదివరకే తేలినదనం కూడా సరికాదని యూనివర్సిటీ స్థాయిలో విద్యార్థులు పాల్గొన్నట్లే హాస్టళ్ల నిర్వహణలో విద్యార్థులు పాలొన గలరని మంత్రి శ్రీ బాష్టం శ్రీరామమూర్తి అన్నారు.

ప్రతి హాస్టల్ విద్యార్థికీ మొత్తం తర్వులు నెలకు 80 రూపాయలకు హెచ్చించినట్లు మంత్రి తెలిపారు. మొత్తం రీజనల్ హాస్టళ్లలో 4910 మంది విద్యార్థులున్నారు. మరి 1500 మంది విద్యార్థులకు చోటు కల్పించాలని నిర్ణయం జరిగింది. వాలీకలకోసం మరి 17 హాస్టళ్ళు నెలకొల్పనున్నట్లు మంత్రి తెలియజేశారు.

వృత్తివిద్యా కళాశాలలో చేర్చడానికి కొత్తగా విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన దు శిక్షణ కార్యక్రమాన్ని కూడా పూర్తి అయినట్టు నాయని రాష్ట్రాలు ఈ పథకంకోసం కేటాయించిన మొత్తం కూడా మంత్రి తెలిపారు.

శ్రీ వంకా సత్యనారాయణ వర్మ వారం క్రితం హాస్టళ్ల నిర్వహణలో ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోవడానికి ముందు విద్యార్థుల అభిప్రాయం తెలుసుకోవలసిందన్నారు.

శ్రీ మూర రాజు ప్రభుత్వం అనవసరమైన హాస్టళ్ల తరిలే పరిస్థితిలో లేదు. కాలేజీ ప్రైవేటు హాస్టళ్లను అనుమతించాలన్నారు. హాస్టళ్లలో తిండి దొరక్క చాలా మంది చదువులు మానేశారన్నారు. ఇచ్చిన డబ్బు చాలదన్నారు.

శ్రీ కుదిపూడి సుధాకర్‌రావు కాంగ్రెస్ విద్యార్థులకే హాస్టళ్ల వసతిగృహాలు దూచుకొన్నారనడం కంటే ప్రభుత్వం కొత్త హాస్టళ్లను తెరవవలసిందన్నారు.

శ్రీ కోటారెడ్డి (సి.పి.ఎం.) కొత్తహాస్టళ్ల తెరవాలన్నారు.

శ్రీ ఎం. అనాదాన్ (కాం) యూరోపియన్ స్థితిని కొనసాగించడం గురించి అన్నారు.

శ్రీమతి జి శుభ్రదేవి సాంఘిక సంక్షేమ హాస్టళ్లపట్ల ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య ధోరణి నిరసించి విమర్శించారు. కాలేజీ విద్యార్థికి 80 రూపాయలు ఏ విధంగా సరిపోతాయని ఆమె అన్నారు. కాలేజీ విద్యార్థులకు అన్ని ఖర్చుల కింద, 80 రూపాయలే ఇవ్వడం దారుణమని ఆమె అన్నారు. శ్రీ సి వి కె రావు (ఐ.ఎన్.సి) పేదవిద్యార్థులకు సహాయం చేసే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు అని అన్నారు.

శ్రీ ఎన్. వెంకటరావు (ఇండి) శ్రీ కె రంగదాసు (ఎస్ డి ఎఫ్) ప్రభృతులు కూడా పాల్గొన్నారు.

తమిళనాడులో తిరిగి మద్యనిషేధం అమలుకు బిల్లు ప్రతిపాదన

మద్రాసు, ఆగస్టు 17 (పీటిఐ)

తమిళనాడులో వచ్చే నెల ఒకటవ తేదీ నుండి తిరిగి పూర్తి మద్యనిషేధాన్ని పవేశపెట్టడానికి ఉద్దేశించినబిల్లును విధానసభలో నేడు ప్రతిపాదించారు.

రాష్ట్రంలో మద్యనిషేధాన్ని పక్షంలోపే 1971లో ఆమోదించిన చట్టాన్ని రద్దుపరచి, 1987 సంవత్సరం మద్యనిషేధ చట్టాన్ని పునరుద్ధరించడం ఈ బిల్లు లక్ష్యం.

నికోసియా సమావేశాన తిరిగి తీవ్ర పోరాటం

పెనాంగ్ సెప్టెంబర్, ఆగస్టు 17 (రాయిటర్) పోరాట విరమణకు ఆదివారం కుదిరినప్పటికీ కూడా నేడు నికోసియా, తీరపట్టణం లార్నాకోమధ్య రహదారిపై టర్కీ బలాలు, గ్రీక్ సైప్రియట్ కమాండోల మధ్య అంతులేని తుపాకులతో తీవ్ర పోరాటం జరిగింది.

పయోరి గ్రామంలో పతిమజన కొనసాగించిన 80 మంది గ్రీక్ సైప్రియట్ కమాండోలు తీవ్ర పోరాటానంతరం నేడు ఉదయం ఆత్మత్యాగం చేసి తరలిపోయారు.

పయోరి గ్రామం నికోసియాకు ఆగ్నేయంగా 26 కి.మీ దూరంలోనున్నది. మూడు రోజుల తీవ్ర పోరాటానంతరం నిన్న కాల్పుల విరమణ సాధించిన తరువాత పరిణామాలలో ఇది చాలా తీవ్రమైనది.

తమిళనాడు ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

మద్రాసు, ఆగస్టు 17 (పీటిఐ)

డి ఎమ్ కె మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని తమిళనాడు విధానసభ నేడు తోసి పుచ్చింది.

45 కోట్ల మేరకు టూమిలిస్టు, ఎక్సైజు బకాయిల వసూలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17

రాష్ట్రంలోని టూమిలిస్టు ఎక్సైజు సుంకాల బకాయిలను వసూలు చేయడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషిచేయాలని ప్రతిపక్ష సభ్యులు గట్టిగా కోరినందువల్ల ముఖ్యమంత్రి ఈ విషయం చెప్పారు.

పెద్ద మొత్తాలు బాకీపడిన ఎక్సైజు కంట్రాక్టర్లపై ప్రభుత్వం ఎటువంటి తీసుకోనకుండా కొద్దిపాటి కేసుల జరిమానాలకే వ్యవసాయదారులను వేధిస్తున్నదని ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని విమర్శించారు.

పెద్ద మొత్తాలలో జరిమానాలు చెల్లించవలసియున్న ఎక్సైజు కంట్రాక్టర్లపై తీసుకున్నదానినా సరకు అందజేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ఇటీవల జరిగిన ఎక్సైజ్ అమ్మకాలలో చాలా అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ దేవరి కాశయ్యతోనూ పలువురు సభ్యులు విమర్శించారు. ఈ విషయాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ఎక్సైజు శాఖను సమర్థవంతంగా నిర్వహించడానికి శ్రీకృష్ణస్వామి కమిషన్ సిఫార్సులను చాలా భాగం అమలుచేసినట్లు అంతకు ముందు కార్మిక మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు చెప్పారు.

నెల్లిమర్ల కార్మికుల తొలగింపు ఆరోపణపై దర్యాప్తునకు ఆదేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17

నెల్లిమర్ల జూట్ మిల్లులోని కొంతమంది కార్మికులను అక్రమంగా తొలగించివేసారన్న ఆరోపణపై వెంటనే దర్యాప్తు చేయవలసిందిగా విశాఖపట్నంలోని రీజనల్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌ను ఆదేశించినట్టు కార్మికమంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస్ నిన్న రాష్ట్ర విధానసభలో చెప్పారు.

శ్రీ కె వి ఎస్ సత్యనారాయణ తదితరులు వసతి పెంపుదల సూచనల తీర్మానానికి సమాధానమిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

చైనాతో బ్రెజిల్ దౌత్య సంబంధాలు

బ్రెసీలియా, ఆగస్టు 17 (రాయిటర్)

కమ్యూనిస్టు వ్యతిరేకతకు ప్రసిద్ధి పొందిన బ్రెజిల్ కమ్యూనిస్టు చైనా దౌత్య సంబంధాలు ఏర్పడగలవు కుదుర్చుకుంటుంది. ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు.

చెగూనరాయ విద్యార్థులపై కాల్పులలో ఒకరి మృతి: ఆరుగురికి గాయాలు

చెగూనరాయ, ఆగస్టు 17 (పి టి ఐ)

అక్కడికి 20 కిలోమీటర్ల దూరంలోని సుతిపాలెలోని రామానగర ఆసింగ్ జిల్లాలో విశ్వవిద్యాలయ పరీక్షలను వ్యతిరేకించడానికి ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరపగా ఒక విద్యార్థి మరణించాడు, మరి ఆరుగురు గాయపడ్డారు.

జిల్లా అధికారులు వెంటనే అక్కడికి వెళ్ళారు.

విద్యార్థుల సమూహం రోడ్డుపై అడ్డుపాలు కల్పించినందుకు, పిలిఫోన్ తీగలు తెంచి వేశారు. పోలీసులపై రాళ్ళు రువ్వగా వారు గాయపడ్డారని, ఆ సిమ్మలు కాల్పులు జరపవలసి వచ్చిందని అధికారులు తెలిపారు.

కదుపరి కొందరిని పోలీసులు అరెస్టు చేసారు.

కాకినాడ విద్యార్థుల సమ్మె

కాకినాడ, ఆగస్టు 17 (పి.టి.ఐ)

సాంఘిక సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు పట్ల సంఘీభావం సూచకంగా స్థానిక కళాశాల విద్యార్థులు ఒకరోజు సమ్మె చేసారు.

ప్రతి ఉత్పత్తిదారులకు ఇతోధిక సహాయం

కౌన్సిల్‌లో మంత్రి హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17

రాష్ట్రంలో ప్రతి ఉత్పత్తిదారులకు సహాయం చేయడానికి ప్రభుత్వం సర్వవిధాలా సయత్నిస్తున్నదని మంత్రి శ్రీ పి కృష్ణమూర్తి రాయుడు నేడు కౌన్సిలులో శ్రీ వై. వి. కృష్ణారావు ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

రెల్వే సమ్మె అనంతరం కలిగిన పునర్నిర్మాణ చర్యలు తర్వాత తిరిగి పునరుద్ధరించగలరని శ్రీ రాయుడు శ్రీ కె. రోశయ్య కాంక్షలు చెప్పారు.

ప్రతిపక్షాలను ప్రభుత్వం అభిమానిస్తున్నట్టు విధానసభలో కాంగ్రెస్ సభ్యుల ఆందోళన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17

కాంగ్రెస్, కమ్యూనిస్టు (సి.పి.ఐ) పార్టీలు ఉమ్మడి సమస్యలపోరాటాలు చేస్తున్నాయని, కమ్యూనిస్టులందరూ కాంగ్రెస్‌లో చేరిపోయి, తాము కమ్యూనిస్టులయితే ఆశ్చర్య పడవలసినదని లేదని మాజీ మంత్రి శ్రీ మూర రాజు అన్నారు.

సాంఘిక సంక్షేమ హాస్టళ్ళపై జరిగిన చర్చలో పాల్గొంటూ "ఈ ప్రభుత్వానికి ప్రతిపక్షాలమీద అభిమానం ఎక్కువ ఉన్నది" అని శ్రీ మూర రాజు అన్నారు. ప్రభుత్వాన్ని ఉద్దేశించి "కాంగ్రెస్ సభ్యులు ఉన్నారని మరచిపోకండి" అన్నారు.

శ్రీ నంధా సత్యనారాయణ వాయింట్ అడ్వకేట్ లేవదీస్తూ అసెంబ్లీలో సభ్యులందరికీ సమానహక్కులు ఉన్నాయని తమ తమ పార్టీ రాజకీయాలకు గుర్తించి సభ్యులు సభలో వర్తించవలసిన అన్నారు.

ప్రతిపక్షాలతోపాటు కాంగ్రెస్ సభ్యులకు కూడా సమాన హక్కులు ఉండాలని మూర రాజు అయన శ్రీ మూర రాజు అన్నారు. కాంగ్రెస్ సభ్యు

పంచాంగం

ఆదివారం—ఆగస్టు 18

స్వస్తిశ్రీ దుందుభి నామ సంవత్సర అధిక భాద్రపద శుక్ల పాడ్యమి రాత్రి గం. 8.44 నిం॥ వరకు తదుపరి విదియ మరు. రాత్రి గం. 8.01 నిం॥ తర్వాత పుష్య నక్షత్రం ఉదయం గం 9.30 నిం॥ నుండి గం. 10.54 నిం॥ వరకు

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్నేహితులవద్దకూ, గృహ సంతతియందు మార్పులకూ శుభము కాదు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ గృహములు కూములు కొనుగోలు చేయుటకూ, క్రీడా రంగ సంబంధ విషయములకూ బహిరంగ సభలకూ శుభముకాదు.

వ్యాపారరంగం:— నిండు బంగారములు స్థావరములు స్థిరధన తగ్గును నూనెలు, నూనె గింజలు, పత్తి, జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

ఆదివారం, ఆగస్టు 18

దొరకని పరిష్కారం

కేంద్రంలో ఆహారశాఖను తాత్కాలికంగా నిర్వహిస్తున్న మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గారు ఇటీవల లోక్‌సభలో ఒక మాట అన్నారు:- గోధుమ టోకు వ్యాపారులు తమ వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదు కనుక కేంద్రం మొత్తం గోధుమ పాలసీని ఆసాంతం పరిశీలిస్తున్నదని వెల్లడించారు:- పరిశీలిస్తున్నదంటే కేంద్రానికి ఇంతవరకూ ఈవిషయంలో ఒక దారితెన్నూ కనబడలేదని అర్థం:- శ్రీ సుబ్రహ్మణ్యంగారికి పూర్వం ఆహారశాఖను నిర్వహించిన పెద్దమనిషి మొత్తం ఆహార విధానాన్ని అయోమయంలో పడేసి అన్ని విధాలా వైపల్యాలను ప్రజలకు అందించారు:- ఏకక్షణంలోచూచినా కేంద్రానికి ఒక స్పష్టమైన ఆహార విధానం ఉన్నట్టు తోచదు:- ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గారు మొన్న జాతినుద్దేశించి ప్రసంగిస్తూ దేశంలో ఆహార ధాన్యాలకుకొరత ఏమంత పెద్దది కాదనీ, చాలా స్వల్పమైనదనీ కాస్తంత సర్దుబాటు చేసుకుంటే యిబ్బందిని సులభంగా అధిగమించవచ్చునని అన్నారు:- లోటు చాలా స్వల్పంగా ఉంటే యింతటి సంక్షోభానికి ఆస్కారం లేదు:- కేంద్ర ఆహారశాఖ స్టేట్ మంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండే గారు అందరికంటె విచిత్రంగా మాట్లాడుతూ ఉంటారు:- ఈ సంవత్సరం గోధుమ ప్రొక్యూర్‌మెంట్ వైఫల్యం గురించి పార్లమెంటులో సభ్యులు ప్రశ్నల వర్షం కురిపిస్తే అన్నిటికీ ఆయన ఒకే సమాధానం చెప్పారు:- సమస్య విషయంలో ప్రభుత్వానికి ముందుగా కొన్ని పాలసీలను అనుసరించాలనే పట్టుదల లేదన్నారు:- వ్యవహారాన్ని నలుదిక్కులనుండీ పరిశీలిస్తుందన్నారు:- అన్ని దిక్కుల వైపూచూస్తూ గిరిగిరా తిరుగుతూ ఎంతో చివరకు అయోమయం ఎదురౌతుంది:- ప్రభుత్వ ఆహార విధానం ప్రస్తుతం దారీ తెన్నూ లేకుండా నడుస్తున్నది:- గిందటి సంవత్సరం దేశవ్యాప్త టోకువ్యాపారం పూర్తిగా చతికిలబడి ది:- భారీ భూస్వాములూ, పెద్ద వర్తకులూ ప్రభుత్వ విధానాన్ని భగ్నంచేశారు:- ప్రభుత్వయంత్రాంగం కూడా అర్థమనస్కంగానే పని చేసింది:- అందులో ఆశ్చర్యంలేదు:- రాష్ట్ర ప్రభుత్వాలమీద భారీభూస్వాములకూ, సంపన్న వర్తకవర్గాలకూ ఉన్న ప్రాబల్యం తిరుగులేనిది:- గత్యంతరంలేక గిందటి సంవత్సరం విధానాన్ని మార్చుకొని ప్రభుత్వం గోధుమ టోకు వ్యాపారాన్ని ప్రైవేటు వర్తకులకు తిరిగి యిచ్చివేసింది.- ఆ సమయంలో వారు ప్రభుత్వానికి కొన్ని హామీలుఇచ్చారు:- యథాప్రకారం హామీలను భగ్నం చేశారు.

సమస్య మళ్లీ మొదటికి వచ్చింది:- ఏంచెయ్యాలో తోచని సుబ్రహ్మణ్యంగారు పాలసీని మళ్లీ సవరిస్తామంటున్నారు:- ఏ పద్ధతిలో సవరిస్తారో చెప్పలేదు:- కేవలం టోకు వర్తకుల్ని బెదిరించే ఉద్దేశ్యంతో అయన అలా ప్రకటించారు:- అయితే అలాంటి ఇలాంటి బెదిరింపులకు వర్తకులులొంగుతారా? శ్రీ అన్నాసాహెబ్ షిండేగారు ఇంకోమెట్టు పైకివెళ్లి ప్రొక్యూర్‌మెంటు విషయంలో ఇతరేతర మార్గాలు అవలంబిస్తామన్నారు:- అవేమిటో ఆయనకే తెలియదు:- ఆయన మనస్సులో కొన్ని ఆలోచనలు మెదులుతున్నాయి - రైతులకు కావలసిన ఎరువులు మొదలైన సరఫరాకు ప్రొక్యూర్‌మెంట్‌తో లంకెవేయాలని ఒక ఆలోచన:- భూమిశిస్తును నగదు రూపంలోకాక ధాన్యంరూపేణా రాబట్టాలని మరొక ఆలోచన:- రెండవ ఆలోచన "సర్కార్ సాదువు" అని ఖ్యాతిగాంచిన వినోబాభావేగారికి మెరిసిందట:- ఇవన్నీ పసందుగానే ఉన్నాయి గాని అతిముఖ్యమైన ఒక సమస్యను కప్పదాటువేస్తున్నారు:- ఎటునుండి ఎటుతిరిగినా ధాన్యాన్ని భారీభూస్వాములు, ధాన్యం వర్తకులు అందించాలి:- ఆ రెండు వర్గాల జోలికి పోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నో లొసుగులున్నాయి:- ప్రభుత్వాలకూ వాళ్లకూ మధ్య లావాదేవీలు ఇన్నీ అన్నీకాదు:- మిత్రలాభసూత్రాన్ని అనుసరించి పరస్పర సహకారంతో పాలకులూ వాళ్లూ వర్ధిల్లుతున్నారు:- రాష్ట్రపతి శ్రీ వి వి. గిరిగారు మొన్న హెచ్చరించినట్లు ఆహార ధాన్యాలను దాచేస్తున్నవాళ్లు ఎవరో అజ్ఞాత వ్యక్తులు కారు:- ఆహారధాన్యాలనేవి వజ్రాలలాగా, బంగారంలాగా రహస్యంగా దాచడానికి వీలులేదు:- దొంగ నిలవలు ఎక్కడ ఉన్నాయో ప్రభుత్వాధికారులకూ తెలుసును, పాలకులకూ తెలుసును

భారీ భూస్వాములపట్ల పెద్ద ధాన్యవర్తకులపట్ల కఠినంగా వ్యవహరించి దొంగనిల్వలను బయటకు రప్పించడానికి పాలకులు నడుం బిగిసేతప్ప అంత వరకూ అర్థవంతమైన ఆహార విధానాన్ని రూపొందించడం అసాధ్యం:- ఈ మధ్య చాలా రాష్ట్రాలలో ధాన్యం ప్రొక్యూర్‌మెంటు కొంచెం ఉధృతంగానే సాగింది - అయితే సన్నకారు రైతులను మాత్రమే హింసించి భారీ భూస్వాముల జోలికి ప్రభుత్వాలు పోలేదన్నది అందరికీ తెలిసిన రహస్యం:- ఇదే సంగతి పార్లమెంటులోనూ, ఆ యా రాష్ట్రాల శాసన సభల్లోనూ ప్రస్తావనకు వచ్చింది:- పాలకుల పాక్షిక వైఖరిని ప్రతిపక్షాల వారు మాటుగా విమర్శించారు:- ఆ మర్మ శ్రీ షిండేగారుకూడా పార్లమెంటులో ఒక విషయం అంగీకరించారు:- దేశంలో ఆహార ధాన్యాల కొరత అనేది నిజానికి స్వల్పంగానే ఉన్నదని, అయితే దొంగనిల్వల వెడదవల్ల సమస్య విషమరూపం దాల్చిందని అంగీకరించారు:- కడుగడుగునా పాలకులు ఇదేవిధంగా ఇతర పలుకులు పల్లిస్తూ ఉంటారు:- వారి మాటలకూ చేతలకూ ఎక్కడా పొంతన కుదరదు:- దేశంలోని భారీ దొంగనిల్వల్ని పట్టుకోలేని, పట్టుకోడానికి ఇష్టం లేనిపాలకులుచిట్టాప్రయోగాలతో కాలక్షేపం చేస్తున్నారు:- కొరతను భర్తీ చేయడానికి విదేశాల నుండి భారీగా గోధుమలను దిగుమతి చేసుకోవాలని కేంద్రం ప్రయత్నిస్తున్నది:- సోవియట్ రష్యాను మళ్లీ గోధుమలరుణం అడిగింది:- నిర్విరామంగా యిలా దిగుమతులతో కాలక్షేపం చేయడం సమస్యకు పరిష్కారం కానేరదు:- యిలా ఎంతకాలమని? ఒక వంక స్వావలంబన మన ధ్యేయమని పాలకులు పగల్బాలు పలుకుతూంటారు:- మరొక వంక ప్రతి సంవత్సరమూ ఆహార ధాన్యాలను దిగుమతిచేస్తూ ఉంటారు:- ఇం ప్రపంచం దేశవ్యాప్తంగా దొంగనిల్వలమీద దాడి జరిపితే గాని ఆహార విధానానికి ఒక రూపం రానేరదు:- ముందు దారి కనబడదు అయితే రాజకీయ స్వప్రయోజనాలకోసం, అధికార రక్షణకోసం పాలకులు ఆహార విధానాన్ని రాజకీయ సమస్యగా మార్చివేశారు:- సంమవ్యతిరేకులైన భారీభూస్వాముల్ని, వర్తక వర్గాలవారిని చూసీచూడనట్లు వదిలేస్తున్నంత కాలం ఆహార సమస్యకు పరిష్కారం దొరకదు.

వాడవాడలో స్వాతంత్ర్య దినోత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 17

నగర మునిసిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ నరేంద్రలూథర్ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కార్పొరేషన్ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు సూర్యగగనంపై త్రివర్ణ పతాకం రెపరెపలాడుతూ ఉండడానికి అనువుగా కృషిచేయాలని సిబ్బందిని ఉద్బోధించారు

దక్షిణమధ్యరైల్వే సికింద్రాబాద్ స్వాతంత్ర్యదినోత్సవం సికింద్రాబాద్ రైల్వే గ్రీకులేవన్ కిడ్ ఎదానంలో చాలా నిరాడంబరంగా జరుపుకున్నారు. జనరల్ మేనేజరు శ్రీ కె ఎస్ రాజన్ రైల్వే రక్షక దళం గౌరవవందనాన్ని స్వీకరించారు డివిజనల్ కార్యాలయాలలో, వర్క్‌షాప్‌లలో కూడా స్వాతంత్ర్యదినోత్సవాలు జరిగాయి

సీతాఫలమండి పోచమ్మ దేవాలయ పద్మ కాన్సెప్ట్‌క్లబ్ ఆధ్వర్యాన ఉదయం జండా వందన, ఆటలపోటీలు జరిగాయి సాయంత్రం సాంస్కృతికి కార్యక్రమాలలో భాగంగా 'బాపన్' నాటికను ప్రదర్శించారు. బాలికలు వివిధరకాల నృత్యాలను ప్రదర్శించారు.

ఈ ఉత్సవాలకు అధ్యక్షత వహించిన ఆంధ్రభూమి సబ్‌ఎడిటర్ శ్రీ పి ఎస్ స్వామి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు తొలుత శ్రీ జి నరేందర్‌రావు స్వాగతం చెప్పారు

సికింద్రాబాద్ రసూల్‌పురాలో మనోహర్‌టాకీస్ సమీపాన ఔటర్ మెరీస్ వీధిలో శ్రీ చంద్రకుమార్ పతాకావిష్కరణ చేశారు శ్రీ జె కె. శ్రీధర్, శ్రీ ఎం బి మోహనరావు ప్రభృతులు పసంగించారు

కాచిగూడ బాలికల విద్యార్థి వసతిగృహంలో దేవాదాయశాఖామంత్రి రాజాసాగి సూర్యనారాయణరాజు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు ట్రస్టుబోర్డు చైర్మన్ శ్రీ కోటూరు సీతయ్యగుప్త మంత్రికి స్వాగతమిచ్చారు శ్రీచందు బాలయ్య కూడా పసంగించారు

పంజగుట్ట

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పంజగుట్టలోని పతా సహకార సంఘ ఆవరణలో శ్రీ ఎ నరసిం హా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు సంఘాధ్యక్షుడు శ్రీ లక్ష్మయ్య అధ్యక్షత వహించారు శ్రీ ఎ. పాపయ్య వేద్య పసంగించారు శ్రీ కుమారస్వామి పిల్లలకు మిఠాయి పంచారు.

పంజాగుట్ట గుడిసె వాసుల సంఘ ఆవరణలో శ్రీ ఎ. భాగయ్య మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. శ్రీ జి వెంకటస్వామి అధ్యక్షత వహించారు శ్రీ ఎన్. దేవరత్న మిఠాయి పంచిపెట్టారు

ఆలియాబాద్

ఆలియాబాద్ గంగపుత్ర సంఘం ఆవరణలో శ్రీ ఎ వెంకటస్వామి పతాకావిష్కరణచేశారు. శ్రీ జి సత్యనారాయణ పేలలకు మిఠాయి పంచిపెట్టారు

ఆలియాబాద్ సహకార సంఘ ఆవరణలో శ్రీ ఎ యాదయ్య మూడు రంగుల జండాను ఎగుర వేశారు

కాచిగూడలో బాలికల ప్రాథమిక పాఠశాలలో శాసనసభ్యురాలు శ్రీమతి కాంతాబాయి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సరోజినీదేవి పాఠశాలలో డి ప్యూటీ జనస్పెక్టర్ శ్రీమతి కస్తూరి రామదాస్ శ్రీమతి దేవాపయెలెట్ పసంగించారు

మలక్‌పేటలోని లిటిల్ ఏంజిల్స్ కిండర్‌గార్టన్ ప్రైమరీస్కూలు టూరిజంశాఖామంత్రి డాక్టర్ సి హెచ్ దేవానందరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు విద్యార్థులు, విద్యార్థి పోషకుల పాల్గొనలను వివరించి దేశాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని వారని ఉద్బోధించారు పిన్నిపాల్ శ్రీమతి రేఖాపర్మ మంత్రికి స్వాగతమిచ్చారు విద్యార్థుల విన్యాసాన్ని మంత్రి తిలకించి వారు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు

నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన రహ్మత్ నగర్, లక్ష్మీ నరసింహా నగర్, భరత్‌నగర్, గాంధీతాతనగర్, జగజీవన్ రామ్ నగర్, నెహ్రూ నగర్, సంజీవరెడ్డి నగర్, ఇందిరా నగర్ మదార్ మహేశ్వర్ నాకా మరియు, కింగ్‌కోఠి పాంతాలలో జరిగిన పతాకావిష్కరణ సభలలో విధానపరిషత్ సభ్యురాలు శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి నగర కాంగ్రెస్ అధ్యక్షులు కార్పొరేటర్ శ్రీ సి నారాయణ శ్రీ జి నారాయణరావు గౌడ్ ప్రభృతులు పసంగించారు.

బాపూనగర్‌లో జరిగిన సభలో శ్రీ జి స్వామి, బి రాజాసింగ్, ఎస్ రమేశ్ కుమార్ పసంగించారు.

లంగర్‌హౌస్ బాలుర ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ సుదర్శన రావు పతాకావిష్కరణ చేశారు శ్రీ బాలరాజు గౌడ్ పసంగించారు శ్రీ లాల్ రెడ్డి గేయాన్ని పదవి వినిపించారు రామిరెడ్డి, హామీద్‌అలీ మొహియుద్దీన్ పసంగించారు

నాచారం గ్రామపంచాయతి ఆవరణలో సర్పంచ్ శ్రీ టి బాలరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ గోవర్ధన్ పతాకాభివందనాలను గురించి వివరించారు శ్రీ రోశయ్య గౌడ్, శ్రీ వీరయ్యకూడా ఈసభలో పసంగించారు

నాచారంలోని హిందూ ప్రాథమిక పాఠశాలలో యునైటెడ్ టూవరీస్ కార్మికులు, ఫార్మలన్ ఫెన్ కెమికల్ ఫ్యాక్టరీ కార్మికులు స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నారు శ్రీ కె ఆర్ మదేశ్ అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ అమాల్‌రామ్ పసంగించారు యునైటెడ్ టూవరీస్‌లో లాకౌట్ తొలగించాలని డిమాండ్ చేసారు

రామచంద్రాపురంలో భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ ఆవరణలో జనరల్ మేనేజర్ శ్రీ ఎం ఆర్ నాయుడు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు భద్రతాదళసభ్యులు సమర్పించిన గౌరవ వందనాన్ని కూడా ఆయన స్వీకరించారు. అటుల పోటీలు సాంస్కృతిక పదర్శనలు కూడా జరిగాయి

జవాహర్‌నగర్ కాలనీలో శ్రీ జి.గోపాలరావు పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ ఎ. సూర్యనారాయణ, రంగారావు నత్యనారాయణ పసంగించారు

వరంగల్

వరంగల్‌లో పోలీసులు సమర్పించిన గౌరవవందనాన్ని జిల్లాకలెక్టర్ శ్రీ బాలరాజ్ స్వీకరించారు ఈ పదర్శనను వెయ్యి మంది ప్రజలు తిలకించారు.

జోగిపేట

జోగిపేటలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో పతాకావిష్కరణ జరిగింది డాక్టర్ డి నరసింహారెడ్డి నెలకొల్పిన వైద్యశాలను ఉస్మానియా ఆస్పత్రి వైద్య నిపుణుడు డాక్టర్ జి శ్యామసుందర్ పారంభించారు విధానపరిషత్ సభ్యుడు శ్రీ లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా వచ్చారు

డిచ్‌పల్లి

డిచ్‌పల్లి గ్రామంలో లాల్‌బహదూర్ యువజన సంఘం ఆధ్వర్యాన ఉత్సవాలు జరిగాయి శ్రీ డి సత్యనారాయణరావు పతాకావిష్కరణ చేసారు

శివరామ్‌పల్లి

శివరామ్‌పల్లి గ్రామసేవా కేంద్రంలో సర్వోదయ ట్రస్టు ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి సర్వోదయ నాయకుడు శ్రీ వైద్యభారం జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు శ్రీ టోకర్సీ లాల్‌జికవాడియా అధ్యక్షత వహించారు

నేతాజి సుభాష్‌నగర్

సనత్‌నగర్ సమీపంలోని నేతాజి సుభాష్‌నగర్ వాడలో "నవయుగసంఘం" ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవం శ్రీ జి జమునాశి అధ్యక్షతన జరిగింది శ్రీజి బాలరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు శ్రీయుతులు సదర్శన్, మల్లయ్య, శంకరయ్య తదితరులు పసంగించారు

కార్యదర్శి కె వి సుబ్బారావు వందన సమర్పణ చేశారు

నల్లగుట్ట

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న నల్లగుట్ట (రామిగోపాల్‌పేట లో డాక్టర్ డి. హనుమంతరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ ఎం. శంకరయ్య అధ్యక్షత వహించారు

రాత్రి 7½ గంటలకు సుధర్మ (ఇంద సభ అపూర్వ అధునికాంధ్ర కవితాగోష్ఠి నాటక ప్రదర్శన జరిగింది ఇందులో ఇంద దుగుగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి లక్ష్మణస్వామి లబ్ధప్రతిష్ఠులైన కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ విద్యాసాగర శర్మ గురుతుల్యులుగా జి సదానందాములు, తిరుపతి వేంకటకవులలో వేంకటకవిగా శ్రీ గా ఎం. రామచంద్రారెడ్డి, నండూరి సుబ్బారావుగా శ్రీ కృష్ణారెడ్డి, బసవరాజు అప్పారావుగా ఎన్. శంకరరావు, బుచ్చిబాబుగా సయ్యద్ సాదాత్, శ్రీరంగం నారాయణబాబుగా వెలుగోపాల్, కృష్ణా ఉమా మహేశ్వరరావుగా పాపారెడ్డి, పట్టాభిగా కె పరుశవేది, దేవరకొండ బాలగంగాధర తిలకుగా డి అయ్యన్న పాత్రుడు రచన నిర్వహణ, దర్శకత్వం శ్రీ విద్యాసాగర శర్మ చేశారు స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేకార్థంగా ఏర్పాటుచేయబడిన ఈ ప్రదర్శన అశేష ప్రేక్షక జనాన్ని ముగ్ధులను కావించింది.

భారత సుపుత్ర సొసైటీ

దూద్‌బావులివద్ద భారతసుపుత్ర సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధాన పరిషత్ సభ్యుడు శ్రీ వి రామారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు సభకు శ్రీ నందకుమార్ సింగ్ అధ్యక్షత వహించారు శ్రీయుతులు నందకుమార్ సింగ్, డి మహేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

యజమాని ఎవరో తెలియని ఆస్తులపై ప్రభుత్వానికి హక్కు

అసెంబ్లీలో బిల్లు ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 17

యజమానిఎవరో తెలియని ఆస్తిపాస్తుల పరిరక్షణ నిర్వహణ, వినియోగానికి ప్రభుత్వానికి అధికారం కల్పించడానికి ఉద్దేశించిన బిల్లును రాష్ట్ర విధానసభ నిన్న ఆమోదించింది

ముఖ్యమంత్రి తరఫున విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం వి కృష్ణారావు బిల్లును ప్రవేశపెట్టారు. యజమాని ఎవరో తెలియని అసుల స్వాధీనం విషయంలో తలెంగాణా పాంతానికి వర్తిస్తున్న శాసనంలోని లోపాలను సవరించేందుకు ఈ బిల్లు ఆవశ్యమని మంత్రి చెప్పారు

యజమానిఎవరో తెలియని ఆస్తిపాస్తులు రాష్ట్రంలో ఎక్కడ ఉన్నప్పటికీ, అటి అసులు ప్రభుత్వానికి సంక్రమిస్తాయని బిల్లు అధికారం కల్పిస్తున్నది.

బిల్లుపై సాగిన చర్చలో శ్రీ ఎన్ శ్రీనివాసులారెడ్డి మాట్లాడుతూ, యజమాని ఎవరో తెలియని ఆస్తిగా నిర్ధారణ జేసేముందు పజలలో విస్తృతంగా పచారం జెయ్యాలనీ దానికి సంబంధించిన కాల పరిమితిని కూడా పొడిగించాలని సూచించారు

యజమాని ఎవరో తెలియని ఆస్తి ప్రభుత్వానికి సంక్రమించడం లేదనీ, నూటికి 99 పాళ్ళను అధికారులు కాజేస్తున్నారని శ్రీ కె రంగదాస్ అన్నారు బహిరంగ పదేశంలో దొరకిన ఆస్తికి యజమాని ఎవరో తెలియకపోతే అది ఆస్తి ప్రభుత్వానికి సంక్రమించాలని శ్రీ ఎన్ వెంకటరత్నం సూచించారు

ఆవరణలో సాధ్యంకాదు కాబట్టి బిలును ఉపసంహరించుకోవాలని శ్రీమతి జి ఈశ్వరీబాయ్ కోరారు యజమాని ఎవరో తెలియని ఆస్తిపాస్తుల నిర్వహణ కోసం ఒక ట్రస్టును ఏర్పాటు చేయ్యాలని శ్రీ పి. జనార్దనరెడ్డి సూచించారు

వివాహం

స్థానిక న్యాయవాది శ్రీ రంగమోహన్ వెంకటకృష్ణ దంపతులు తమ పదమ పుత్రిక చి॥ పా॥ తరజని తంగరాజ నరసింహారావుగారి కుమారుడు చి॥ వేణుగోపాల్ కిచ్చి ఈ నెల 16న సికింద్రాబాద్‌లోని కన్యకాపరమేశ్వరి దేవసాన్నిధిలో వివాహం జరిపించారు సానిక పముఖులు, న్యాయవాదులూ, బంధుమిత్రులు పలువురు ఈ వివాహ మహోత్సవానికి వచ్చి వధూవరులనుస్థిఆశీర్వదించారు.

నర్సింగ్ విద్యార్థినుల నిరాహారదీక్ష

కాకినాడ, ఆగస్టు 17 (పి టి ఐ)

"దరల పెరుగుదల దృష్ట్యా తమ నెల సరి స్టైపెండ్ తదితర భత్యాలను హెచ్చించాలని కోరుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని 117 మంది నర్సింగ్ విద్యార్థినులు నిన్న ఉదయం నుండి నిరవధిక నిరాహారదీక్ష పారంభించారు

వారికి మొదటి సంవత్సరం నెలకు 70, రెండవ సంవత్సరం 75 మూడవ సంవత్సరం 80 రూపాయల చొపున లభిస్తున్నది.

స్పీకరు రంగారెడ్డికి విశ్వహిందూపరిషత్తు అభినందనలు

హైదరాబాద్, ఆగస్టు 17

విశ్వ హిందూ పరిషత్తు హైదరాబాదు నగర విభాగం ఆధ్వర్యంలో గత 10న ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులో శ్రీ కృష్ణజయంతి జరిగింది. తిరుపతి హిందూ ధర్మ సమ్మేళనం సారస్వత సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. పభాకరరెడ్డి ఎం.ఎల్.సి అధ్యక్షత వహించారు పరిషత్ రాష్ట్ర శాఖ కోశాధికారి శ్రీ టి లింగమూర్తి పార్థనతో సభ పారంభమైనది

పరిషత్ రాష్ట్రశాఖ సంయుక్త వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ కె బి సోమయాజులు మాట్లాడుతూ మహితత్వసేత అయిన శ్రీ కృష్ణుని జీవితం నేటి విశ్వానికి నిరంతరం స్ఫూర్తినిస్తూ ఉంటుందన్నారు

డాక్టర్ దివాకర్ వేంకటావధాని మాట్లాడుతూ పరిషత్తుసాగిస్తున్న కృషిని శ్లాఘించారు. తిరుపతి సమ్మేళనం హిందువుల జీవితంలో కొత్త మలుపును తీసుకురాగలదన్నారు.

వేదాలు ఉపనిషత్తులు, ఇమ్మానూ తాలు ఏమిటో తెలియని హిందువులను ఇతర మతాలవారు తమ మతాలోకి చేర్చుకొంటున్నారన్నారు

హిందూమతంపై నిత్యాతంలేని జరుగు హిందూ దేవాలయాలలోనికి ప్రవేశించడానికి విద్రోహంటూ విధానసభ స్పీకర్ ఇచ్చిన యిలింగ్ పష్ట ఆయన హృదయం తెలిపారు సభ స్వీకరును అభినందిస్తూ ఒక తీర్మానాన్ని కూడా చేసింది. శ్రీ డి. నరసింహారావు వందన సమర్పణ చేసారు.

బర్తరఫ్ చేసిన రైల్వే సిబ్బందిపునర్నియామకం

కేంద్రానికి సిఫార్సు చేయాలని అసెంబ్లీలో అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17

ఇటీవలి సమ్మెలో పాల్గొన్నందుకు బర్తరఫ్ చేసిన రైల్వే ఉద్యోగులను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవలసినదిగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం గట్టిగా సిఫార్సు చేయాలని రాష్ట్ర విధాన సభలో నేడు పలువురు ప్రతిపక్ష సభ్యులు కోరారు

సమ్మెలో పాల్గొన్న ఉద్యోగుల విషయంలో ఉదారంగా వ్యవహరించడమే ప్రభుత్వోద్దేశమని ముఖ్య మంత్రి శ్రీ వెంగళరావు ఉద్ఘాటించారు.

సమ్మె సందర్భంగా రాష్ట్రంలో 158 మందిని అంతరంగిక భద్రతా చట్టంకింద 879 మందిని ఇతర చట్టాల కింద నిర్బంధించినట్లు శ్రీ వి శ్రీకృష్ణకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు. ఈ అరెస్టులు రాజకీయోద్దేశాలతో జరిగాయనే శ్రీ ఎం. ఓంకార్ ఆరోపణలను ముఖ్యమంత్రి ఖండించారు కొందరిని బయట ఉంచడంకన్నా జైళ్ళలో పెట్టడమే క్షేమమని భావించి నిర్బంధంలోకి తీసుకోవడం జరిగినదని ఆయన అన్నారు

సమ్మెను బలహీన పరచడానికి సి పి ఎం. ఇతర పతిపక్ష పార్టీల నాయకులను అరెస్టు చేయాలని కేంద్ర పభుత్వం రాష్ట్రానికి రహస్యలేఖ పంపినదా అని శ్రీ ఎ శ్రీరాములు అడుగగా లేదని ముఖ్య మంత్రి చెప్పారు

శాంతి భద్రతలు రాష్ట్ర జాబితాలోని అంశం. హోమ్‌మంత్రిత్వ శాఖనుండి అలాంటి రహస్యలేఖ ఏదీరాలేదుఅనిముఖ్య మంత్రి సమాధానం చెప్పారు

గుంతకల్లు డివిజన్

గుంతకలు రైల్వే డివిజన్‌ను దక్షిణ మధ్యరైల్వేకు మార్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరినదని ఈ నూదనకు కేంద్రం అంగీకరించలేదని పబిక్ వర్క్స్‌మంత్రి శ్రీ వెంకట్రావు మరో పశ్నకు సమాధానంగా చెప్పారు.

కారు దొంగలించారన్న ఆరోపణపై నగరంలో ముగ్గురి అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17

కారు దొంగలించారన్న ఆరోపణపై బెంగుళూరుకు చెందిన ముగ్గురు వ్యక్తులను నగర నేరపరిశోధక విభాగం అధికారులు ఇక్కడ అరెస్టు చేసారు

బెంగుళూరుకు చెందిన ఒక మేకప్‌స్ట్రిక్ సోదరుడు ఆనంతకృష్ణ అనే 27 సంవత్సరాల యువకుడు ఆరక చిక్కుల్లో ఉన్నందువల్ల ఈ దొంగతనానికి తలపడినట్లు తెలుస్తున్నది గతదేల 11న బెంగుళూర్‌లోని మహాత్మాగాంధీరోడ్‌లో నిలిపి ఉంచిన కారును ఆయన దొంగలించాడు. ఆ తర్వాత బెంగుళూర్‌లోని ఆర్ టి ఎ. కార్యాలయానికి చెందిన ఇద్దరు ప్రభోకర్ల సహాయంతో కారు చేసిస్ నంబర్ మార్చి దీని నకిలీ రిజిస్ట్రేషన్ పుస్తకాన్ని సంపాదించాడు ఈ ముగ్గురు కలిసి అదేకారులో ఈనెల 9న హైదరాబాద్ వచ్చారు

11వేల ఐదువందల రూపాయలకు ఈ కారును అమ్మడానికిబారు ఏర్పాట్లు పూర్తి చేసుకొని కొనుగోలుదారు నుండి 1230 రూపాయలు అడ్వాన్సుగా తీసుకున్నారు. ఈ వ్యవహారంలో ఏదో మోసం ఉన్నదని గమనించిన నగర నేరపరిశోధక విభాగం అధికారులు వలపన్ని రిసాలా బజార్‌లోని ఒక లాడ్జిలో బసచేసి ఉన్న ఈ ముగ్గురిని ఈ నెల 18న అరెస్టు చేశారు. కారును కూడా వశపరచుకున్నారు

ఈ ముగ్గురిని జ్యూడిషియల్ కస్టడీలో ఉంచారు

నేర పరిశోధక విభాగానికి చెందిన పోలీస్ డిప్యూటీ కమిషనర్ శ్రీ కె. రామచంద్రారెడ్డి అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఎన్ ఎన్ వి దొర పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నగరంలో నేడు

సాయంత్రం 6 గంటలకు కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో శ్రీ వానమామలై వరదాచార్య ప్రసంగం సాయంత్రం 6 గంటలకు ఆంధ్ర మహిళాసభ భవనంలో శ్రీమతి విశాలాక్షి శివరామ్ గాత సంగీత కచేరి.

* * *

రవీంద్రభారతి సూర్యవంశ భవన్‌లో శ్రీ రామకృష్ణ జీ చౌదురి అధ్యక్షతన సూర్యవంశీ క్షత్రియ సమాజ సర్వసభ్య సమావేశం

* * *

సాయంత్రం 6 గంటలకు గాంధీభవన్‌లో రాష్ట్ర యువజన కాంగ్రెస్, జాతీయవిద్యార్థి యూనియన్ స్వాగత సమాగమం విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రసంగం

* * *

ఉదయము 10.30 గంటకు నగర వీరశైవసాహిత్య సాంస్కృతిక సంఘముపజాన వి. వి హాస్టల్‌లో బాగ్‌లింగంపల్లిలో "శివానుభవగోష్ఠి" "శివగీతా పవచన" కార్యక్రమము జరుగును

* * *

సాయంత్రం 4 గంటల నుండి బసంత్ టాకీస్ సమీపంలో గాయత్రి మహాయజ్ఞం జరుగుతుంది డాక్టర్ ఉనీతి అధ్యక్షత వహిస్తారు

* * *

సాయంత్రం 6.30 గంటలకు గౌలిపురాలోని నీలా

సం పదించండి **150 సంవత్సరాలు**

డాక్టర్ మాలిక్ ఆర్. ఎమ్. పి

బలము, శక్తి, అన్నివిధములైన బలహీనతలకు నమ్మకంగాను ప్రత్యేకంగాను నయం చేయగల నిపుణులు వైద్య వృత్తి 150 సంవత్సరాల నుండి వీరి వంశ పారంపర్యమని మరువకండి

సం పదించు వేళలు ఉదయం 9.00 నుండి 1.00 గంటలు సాయంత్రం 5.00 నుండి 8.00 గంటలు

మోడరన్ డిస్పెన్సరీ ఫోన్. 61401

మొదటి అంతస్తు వెంకటేశ్వరాటాకీస్ పక్కన, నారాయణగూడ, హైదరాబాదు-29

చిత్రభూమి

బొంబాయి తారల పన్ను బాకీల వసూలుకు నోటీసుల జారీ

1973-74 సంవత్సరానికి బొంబాయికి చెందిన సినీతారలు చెల్లించవలసిన ఆదాయపన్ను లెక్కలు పూర్తయినాయనీ, 31 మందికి బాకీలు చెల్లించవలసినదిగా నోటీసులు ఇవ్వడం కూడా జరిగిందని మంగళవారంనాడు ఆర్థికశాఖ సహాయమంత్రి కె. ఆర్. గణేశ్ రాజ్యసభలో చెప్పారు.

ఈ బాకీలు గడిచిన సంవత్సరానికి సంబంధించినవే గనుక ఆదాయం పన్ను చట్టంలోని 221 సెక్షన్ కింద పన్ను అపరాధ రుసుము చెల్లించవలసినదిగా నోటీసులు ఇవ్వడమాత్రం జరిగిందనీ, నోటీసులు ఇచ్చినప్పటికీ పన్నులు చెల్లించడం జరగకపోతే ఆతర్వాత ఇతర చర్యల గురించి యోచించవచ్చునని శ్రీ గణేశ్ అన్నారు.

* * *

నోము

ఎ. వి. ఎం వారి నోములో 'పాము' మామూలు సినిమాలలో హీరో తీసే పనులనీ చేస్తుంది ఇటువంటికథలలో సహజం అసహజమనే ప్రశ్న ఉద్భవించదు మొత్తం మీద ఆసక్తిజనకంగా ఉంది వినోదాన్ని సున్నదా అన్నదే చూచుకోవాలి అప్పటితో చూస్తే ఈచిత్రం ప్రేక్షక బాహుళ్యానికి అందులో స్త్రీలకు ఆకర్షణీయంగానే ఉంటుంది పేరే ఒక ఆకర్షణ రంగులచిత్రం కావడం మరొకటి చిన్నప్పటేవర్ వాసిన కథ కొరమలుపులు తిరుగుతుంది పట్టు దర్శకత్వంలో చిత్రీకరణ సాఫీగా సాగిపోయింది అందమైన ప్రకృతి దృశ్యాలు కూడా ఉన్నాయి

పాము మురోపాముతోకొట్టాడిన దృశ్యం ముంగీసతో పోరాడి వారిపోయేట్లు చేసిన దృశ్యం సాక్ పాటులతో సరిపెట్టుకోకుండా ప్రత్యేకంగా చిత్రీకరించుకోవడం ప్రతిభావంతంగా చిత్రీకరించడం మెచ్చుకోదగినది శోభనపురగదిలో మూర్ఛపోయి పడి ఉన్న కథానాయిక ముఖాన్ని నిమిరి పాము ఆమెకు స్పృహవచ్చేటట్లు చేసిన దృశ్యంకూడా బాగుంది మధ్యలో నాయికా నాయకులకు కలిగిన మనస్పర్థలను తొలగించడానికి ప్రవేశించిన కోతిచేసినహడావిడి కూడా వినోదంగానే ఉన్నది పామును దెవంగా పూజించే స్త్రీకి, పాము కనబడితే భయపడడానికి సిద్ధపడేవ్యక్తి భర్త అయి పామో నేనో తేల్చుకో అనడం అనివార్యమైన మెలోడ్రామా.

కథానాయికగా చంద్రకళ హుషారుగా ఉంది ఆమె భర్తగా రామకృష్ణ పాత్రోచితంగా నటించారు. విలన్లుగా శరత్‌బాబు శశిబాయి ఉన్నామనిపించారు. జయసుధ కొంత గ్లామర్‌ను అందజేయడానికియత్నించినది 'కనీ చలం పెద్దసారువాడు చిన్నసారువాడు' ప్రభావంలోనుండి ఇంకా పూర్తిగా కోలుకున్నట్లు లేదు.

సత్యం-ప్రసిద్ధమైన జాపి రాగాలు వినిపించారు. విజయ-సురేష్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని విడుదల చేశారు

* * *

'చిన్ననాటి కలలు' షూటింగ్ ముగింపు

"సీతాకోక చిలుకల్లారా-సింగారించుకు వచ్చారా మీరు సింగారించుకు-వచ్చారా పైలాపచ్చీసు బాబులారా-మాకేపోజులు కొడతారా మీరు మాకేపోజులుకొడతారా

కాలేజీ విద్యార్థి విద్యార్థినులు—ఒకరి నొకరు పోళన చేసుకుంటూ పాడే యీ పాటను దర్శక చిత్రకారి 'చిన్ననాటికలలు' చిత్రం కోసం...దర్శకుడు లెనిన్‌బాబు కృష్ణంరాజు, ప్రమీల బృందంతో మైసూర్ యూనివర్సిటి సెంటినరిహాల్‌లో అర్క్ లైట్ల సహాయంతో చిత్రీకరించారు

"ఓ చెలీ—ఓహోచెలీ—చల్లని నవ్వుల జాబిలీ ఏ మబ్బులలో దాగున్నావో, నీవెందుకు కనరావో

అనే మరో గీతాన్ని కృష్ణంరాజు, ప్రమీలతో చిత్రీకరించారు కథానాయకుడు కృష్ణంరాజు జయంతి పాత్రను ఊహించుకుంటూ పాడే ఈ పాట ప్రమీల తన పరంగా అన్వయించుకుంటుంది.

నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి సమర్పిస్తున్న "చిన్ననాటి కలలు" రెండుపాటలతోపాటు పదిరీళ్ల చిత్రం తయారైంది. ఈ నెలలో మైసూరులో మరో ఐదారు రోజుల షూటింగ్ కార్యక్రమంతో ఇన్-డోర్ షూటింగ్ పూర్తవుతుంది

ఈ చిత్రంలో కృష్ణంరాజు, గుమ్మడి, జయంతి ప్రమీల, రమాప్రభ, అరేరాము లింగయ్య రావుగోపాలరావు, పి. వెంకటేశ్వరరావు, టి. వి. చలం, రూప్సీ, పుష్పకుమారి, సుజాత మొదలైనవారు ఉన్నారు.

* * *

రంగులలో "రారాజు క్రీస్తు"

జనతా ఆర్టు థియేటర్సు అనే సూతన సంస్థ "రారాజు క్రీసు" చిత్రాన్ని సికింద్రాబాద్‌లోని కమ్యూనికేషన్సు సర్వీసు సెంటర్ వారి సహకారంతో నిర్మించబోతున్నారు.

"రారాజు క్రీసు" చిత్రాన్ని రంగులో నిర్మించబోతున్నారు. క్రీసుగా విజయ్ నటిస్తారు జంగా జగయ్య, కాంతారావు, హరనాథ్, త్యాగరాజు, రాజనాల, ముక్కామల మోహనబాబు, ఆర్ యస్ రాజు, బి. యల్ యన్ ఆచార్య, సాక్షి రంగారావు, రాజశ్రీ, మూతన నటి రాణి తారాగణంలో ఉన్నారు

ఈ చిత్రానికి జి యస్. కృష్ణమూర్తి పాదర్ క్రిష్టఫర్ శోయిలో దర్శకులు. బాలాకాలానికి దేవులపల్లికృష్ణశాస్త్రి మాటలు పాటలు కూడా సమకూర్చుతున్నారు. వీరికి సహాయకుడు కె. యల్. రాజా వ్యవహారిస్తారు సంగీత దర్శకుడు టి గోపాలం

కమ్యూనికేషన్సు సర్వీసు సెంటరువారు తమ సహకారాన్ని అందిస్తామని ప్రస్తుతం స్క్రిప్టు పని పూర్తి కావచ్చిందని వచ్చే నెలలో షూటింగు ప్రారంభిస్తామని తెలియజేశారు.

అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

మనదేశంలో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాల్గొనడానికి 40 దేశాలు అంగీకరించాయని తలసున్నది అక్టోబర్ లోగా ఎంటీలు రావలసి ఉండుంది సత్యజిత్‌రాయ్ అధ్యక్షుడుగా ఏర్పాటైన 10 మంది సభ్యులకల న్యాయనిర్ణేతల సంఘం వీటిని నవంబరీ నుండి చూస్తుంది

35 సం॥ అనుభవం

నరి బీజము బుద్ధులు బీజములు

మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును

లక్ష్మీ అండ్ కో అనుపత్రి

గౌరిగూడ నయ బస్ డిపో ఎదుట, రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆంధ్ర

ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

శ్రీదేవి ఆయుర్వేదభవన్

గ్యారంటి పతము వాసియిచి, దీర్ఘకాల మరియు సమ సరోగములకు చికిత్స, కక్కురి మేహము, నపుంసకత్వము కీడుపు నొప్పులు, అర్శ, పక్షవాతము దగ్గుదమ్ము గుప్త రోగము, క్యాన్సర్, కుష్ఠు, పురుగు చీము బుడ్ ఫిస్టర్, గుండె రోగము బొమ్మ, పిచ్చి, గర్భజీ, బాలింత, బాల రోగములు, కన్ను ముక్కు, చెవి, గొంతు దంతరోగములు ఉలమ సంతాన ప్రాప్తికని, అకాల, అధర్మ, అత్యధిక సంతాన నిరోధక చికిత్సలు జరుగును వాటీకరణము అశ్వత్థ కి వర్ధకములు ఇవ్వబడును.

డా॥ శారదాబాయి,

డా॥ చంద్రమౌళి (కవిరాజ్)

గుల్షన్ హోటల్ పక్కన, చిక్కడ్‌పల్లి, హైదరాబాద్-20.

(R-6529)

జ్యోతిషం, మంత్రశాస్త్రం

ద్వారా రోగములు సరిచేయబడును పీ భవిష్యత్తు జ్యోతిషం ద్వారా సరిగా తెప్పబడును వ్యాధులు క్షణాలలో తొలగిపోవుటకు ప్రేమ వివాహాలకు మిత్రత్వానికి ఉద్యోగ ప్రమోషన్ పిల్లలు మొదలగు వాటికి సరైన సలహా పొందండి స్త్రీలకు ప్రత్యేక వసతులు వేళలు ఉ॥ 8.00 నుండి 12.00సా॥ 4.00 నుండి 8.00 గంటవరకు సం పదించండి.

అర్. శక్తివాలా

నాంపల్లి రిల్వేస్టేషన్‌వద్ద హైదరాబాద్ ఫోన్ 53497)

(Khan & Sons)

"ఎవరెడి ట్రాన్సిస్టరు బ్యాటరీలతో మీ ట్రాన్సిస్టరు బాగా ఎంతో కాలం పనిచేస్తుంది"



రెండు ప్రశస్తనీయమైన శక్తులు

★ లీకేజిని అరికట్టే అనేక పొరలుగల జాకెట్టు మీ ట్రాన్సిస్టరును సంరక్షించును,

★ అమోఘమైన 'ఇనిమిడి' రసాయనిక మిశ్రమం మీ ట్రాన్సిస్టరుకు అధిక శక్తి నిచ్చును.



No. 1055 No. 1035 No. 1015

ఎవరెడి

1055, 1035 మరియు 1015 ట్రాన్సిస్టరు బ్యాటరీలు

ఎవరెడి—నవీన పరిజ్ఞానతో అద్వితీయత

ప్రత్యేకమైన అభిరుచిగల వారికి

చెమ్స్‌ఫోర్డ్

ప్రీమియమ్ లాగర్ బీర్

భోపాల్ సరస్సులో లభించే మధుర పానీయం, నాణ్యమైన మాల్ట్, జెకోస్లేవేకియా యొక్క హాప్స్, తయారు చేయుటకు అపూర్వ, అనుభవ యోగ్యమైన టెక్నిక్, అధునాతనమైన ఆటోమోటియో యంత్ర సముదాయము మరియు మాస్టర్ బ్రూవర్ యొక్క చూపు. ఇవన్నియూ, చెమ్స్‌ఫోర్డ్ ప్రిమియమ్ లాగర్ బీర్ తయారు చేయుటకు ఉపకరిస్తాయి. దీని నుండి మీరు విభిన్న అభిరుచులు పొందగలుగుతారు. ఎల్లప్పుడు చెమ్స్‌ఫోర్డ్ ప్రిమియర్ లాగర్ బీర్‌నే సేవించండి.



లీలాసన్స్ బ్రూవరీస్ ప్రైవేట్ లిమిటెడ్, భోపాల్.

JAISONS-1292 TEL

డిస్ట్రిబ్యూటర్స్, మెసర్స్ :- హీరా కార్పొరేషన్

4-3-297 సుల్తాన్‌బజార్, హైదరాబాద్, ఫోన్. 46189

సిటీ ఇంజనీరు కార్యాలయము

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్

చుడిబజార్, హైదరాబాదు— ఆం. ప్ర

నెం. 12 **టెండరు ప్రకటన** తేది 18.8.74

దిగువ తెల్పిన పనులకు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌లో రజిస్టరైన కంటాక్టర్లనుండి సీలు వేయబడిన టెండరు స్పెషల్ ఆఫీసర్ ఎం.సి.హెచ్ వారు దిగువ వంతకం చేసినవారి కార్యాలయమునకు 26-8-1974వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటలోగా చేరునటుగా కోరబడుచున్నవి. అదే అదేరోజున మధ్యాహ్నం 3.30 గంటలకు తెరువబడును అభిలాషగల కంటాక్టరు టెండరు హైదరాబాదు సిటీ ఇంజనీరు ఎం.సి.హెచ్ వారికి లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేసుకు టెండరు షెడ్యూళ్ళు బిగిడు సేడ్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులోగాని లేదా ఎ ఎం సి హెచ్. టెండరింగ్ సెక్షన్ III కు 20.8.1974వ తేదీలోగా రిజిస్టర్ చేసి, సదరు చలానను పంపి పొందవచ్చును

టెండరును స్పష్టంగానూ మరియు తప్పులు లేకుండా వ్రాయాలి తక్కువ టెండరును అంగీకరించుటకు స్పెషల్ ఆఫీసరు కార్యాలయం టెండరు షెడ్యూలును ఎం సి హెచ్ ఇంజనీరింగ్ సెక్షన్‌నుండి 28-8-1974వ తేదీనుండి పొందవచ్చును

వరుస నెం.	పనిపేరు	అంచనా మొత్తం	2 1/2% ధరావతు మొత్తం	పూర్ టెండరు దరఖాస్తు రుసుము
1.	అసిఫ్‌నగర్ ఎల్.ఐ.జి హౌస్‌కాలనీలో అస్ఫాల్ట్ రోడ్డు వేయుట	46,000/-	1,150/-	ఐదు నెలలు రు 5/-
2.	విజయనగర్ లేండ్‌కాలనీలో అస్ఫాల్ట్ రోడ్డు వేయుట	50,000/-	1,250/-	-డిటో- -డిటో-
3.	పోలీస్ సేవన్ టప్పా దర్వాజానుండి అసిఫ్‌నగర్ వరకు మిగిలిన భాగానికి బి.టి రోడ్డు వేయుట	40,000/-	1,000/-	-డిటో- -డిటో-
4.	ప్రసుతంగలసి సిరోడ్డు నుండిఅక్బర్‌బాగ్‌నుండి మహమ్మదిలైన్స్ గోల్కొండ వరకు బి.టి. రోడ్డు మరియు సి.సి. రోడ్డు వేయుటకు	27,000/-	675/-	-డిటో- -డిటో-

సం/- డి వి. ఎన్ రెడ్డి

సిటి ఇంజనీర్, ఎం సి హెచ్

భారత తంతి తపాలాశాఖ

(భారత ప్రభుత్వము)

హైదరాబాద్ టెలిఫోన్స్

కావలెను

దిగువ తెల్పిన విధంగా 6 టైమ్‌స్కేల్ క్లర్కులు కావలెను

ఇతర కమ్యూనిటీలు	రిజర్వు చేయబడినవి			గతర్ కూట్ మెంట్‌లో
	షెడ్యూలు కులాలు	షెడ్యూలు తాతులు	ఎక్స్‌సర్వీస్ మెన్	అన్ రిజర్వుడుకోటాకు గాను ఎన్నికైన అభ్యర్థి అభ్యర్థిమార్కులశాతం

మార్కును బట్టి ఖాళీలు వుంటాయి

జీతపు స్కేలు:- రు 260-8.300-8.340.10.360.12.420.12.480 రివిజ్డ్ మరియు అలవెన్సులు

వయస్సు :- 1.7 74 వ తేదీ నాటికి వయస్సు 18 మరియు 25 సంవత్సరాల మధ్య వుండాలి ఉన్నత వయోపరిమితి (1 షెడ్యూలు కులాలు/జాతుల విషయంలో 5 సంవత్సరాలు మరియు (2 ఎక్స్‌సర్వీస్‌మెన్ తూర్పు పాకిస్తాన్ నుండి వలస వచ్చినవారు, బర్మా మరియు శ్రీలంకనుండి తిప్పివంపబడినవారు, గోవా, డామన్ మరియు దయ్యు నివాసులు, కెన్యా, ఉగండా, రిపబ్లిక్ ఆఫ్ టాంజానియానుండి వలస వచ్చినట్టి కొన్ని ఇతర వర్గాలవారి విషయంలో అమలులోగల నిబంధనలు ప్రకారం సడలింపబడును.

కనీస విద్యా యోగ్యతలు:- మెట్రిక్యులేషన్ లేదా యూనివర్సిటి లేదా బోర్డుచే గుర్తింపబడిన సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత.

ఎన్నిక :- పై పరీక్షలో పొందిన మార్కులశాతం నాధారంగా జరుగుతుంది. ఉన్నత విద్యాయోగ్యతలకు బోనస్ మార్కులు ఒసంగబడును

శిక్షణ గడువు :- 3 నెలలు ఈ శిక్షణ గడువులో నెలకు రు. 80/-ల వంతున సయిపండ్ జెర్రిందబడును మొదటి బ్యాచ్‌ని నవంబరు 74 లో పిలువబడును

గమనిక :- అభ్యర్థులు హైదరాబాదు మరియు సికింద్రాబాదులో ఏ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలోనైనా రిజిస్టరైవుండాలి. తెల్ల కాగితంపై దిగువ వివరాలతో దరఖాస్తులను వ్రాసి జనరల్ మేనేజర్, టెలిఫోన్స్, సికింద్రాబాద్, హైదరాబాదు-500004. 2-9-74 వ తదేలోగా చేరునట్లు పంపాలి.

1. పూర్తిపేరు 2 పూర్తి పోస్టలు చిరునామా 3 పుట్టినతేది (క్రిస్టియన్ ఎరాలో) మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్షా సర్టిఫికేట్‌లో వారు అయినవిధంగా 4. షెడ్యూల్డుకులములేదా షెడ్యూలుజాతి సభ్యుడా అయినచో, ఎ)కులం పేరు(షెడ్యూలు కులాలకు మాత్రమే) బి) జాతి పేరు (షెడ్యూలు జాతులకు మాత్రమే 5. విద్యాయోగ్యతలు మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్షను పాసయ్యి పరీక్ష పేరు, తీసుకొన్న సబ్జక్టులు, ప్రతి సబ్జక్టులో పొందిన మార్కులు మరియు మొత్తం మార్కులు, ఎలిగిబిలిటీ మార్కులశాతం మరియు యూనివర్సిటి లేదా బోర్డు పేరు వగైరా వివరాలను పేర్కొనాలి ప్రతి పరీక్షకు మార్కుల షీటు కాపీని ఒకదానిని జతపర్చాలి. 6 రిజిస్ట్రేషన్ నెం. మరియు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి పేరు 7 ఎక్స్ సర్వీస్‌మెన్/డిమెన్ అయినట్లయితే వివరాలతో ధృవపర్చబడిన సర్టిఫికేట్ కాపీలను జతపర్చాలి

కవరుపైన పెద్ద అక్షరాలలో "టైప్ స్కిల్ క్లర్కుల ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌కు దరఖాస్తులు" అని పేర్కొనాలి

దరఖాస్తులకు వెంట ఓరిజినల్ సర్టిఫికేట్లను అందజేయరాదు.

DAVP NO: 711 (62)/74

ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు ఆధారపడునవి

ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో

లోధ్ర

గర్భవోషణకు సుఖ ప్రసవమునకు

గర్భ రక్షక

వేనిళ్ళకు మలబద్ధకమునకు

మాదీఫల రసాయనం

ప్రసవానంతరం బలమునకు క్షీరవృద్ధికి

సౌభాగ్య శొంఠి

72 సంవత్సరములకు పైగా ప్రసిద్ధినొందిన లేహములు

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్

మద్రాస్-14

ఏజంటు -

సీతారామ జనరల్ స్టోర్స్ ఎజన్సీస్, విజయవాడ

ఈవారం గ్రహబలం

18-8-1974 నుండి 24-8-1974 వరకు

హిప్నాటిస్ట్ మూర్తి, ఎం.ఎ. ఇనస్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ 1-9-1118/30, దయానందనగర్, విద్యానగర్, హైదరాబాద్-44.

గ్రహస్థితి

కేతువు, వృషభంలో
శని, మిథునంలో,
శుక్రుడు, కర్కాటకంలో,
రవి బుధ కుజులు సింహంలో,
రాహువు వృశ్చికంలో,
గురుడు కుంభంలో,
చంద్రుడు సింహ, కన్య, తుల, వృశ్చికాలలో.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1; పేపిల్ 16 మే 14 మధ్య పుటినవారికి)

ఈవారంలో ఎక్కువభాగం మీకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగలుతుందని తప్పవచ్చు. అయితే మీ కార్య క్రమాలను విజయవంతం చేసుకొనడంలో మీరు శ్రమపడ పనిచేయక తప్పదు. పనుతంలో ఏవిషయంలోనూ మీరు మీ మిత్రులపైన ఆధారపడి పయోజనం ఉండదు. మీ ఆర్థికస్థితి సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయ గలుతుంది. ఈవారమంతా ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడంవల్ల ఆశించినంత ఎక్కువమొత్తం మిగుల్చుకొనే వీలుండదు. వృత్తులు, వ్యాపారాలలో ఏవో సమస్య లున్నప్పటికి మీరు వాటిని సకాలంలో పరిష్కరించివేయ గల్గుతారు. ప్రయాణాలు లాభదాయకం అవుతాయి.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష జూలై 16 ఆగస్టు 14 మధ్యపుట్టినవారికి)

మంగళ బుధవారాలు మాత్రమే మీకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగల్గుతాయి. ఈ సమయంలో మాత్రమే మీరు తలపెట్టుకున్న పనులుకొన్ని అయినా విజయవంతం కాగలవీలున్నది. మిగతా రోజులలో మీరు కొన్ని ముఖ్యసమస్యలకు పరిష్కారమార్గాన్ని కనుగొనడానికై సమయం హెచ్చుగా వెచ్చించవలసియుంటుంది. మీ ఆరోగ్యం పస్తుతంలో అంతగా సంతృప్తినియలేకపోవచ్చు. మీ ముఖ్యావసరాలకు కావలసినంత డబ్బు ఏదోరీతిగా మీ చేతికి అందుతూనే ఉంటుంది. కాని కొన్ని విషయాలలో డబ్బు వ్యర్థంగా ఖర్చుకావడం మీ మనస్సుకు ఆందోళన కలిగిస్తుంది. ప్రయాణాలు చేసేప్పుడు జేబుదొంగలపట్ల అప్రమత్తంగా ఉండడం అవసరం. కోర్టు వ్యవహారాలలో రాజీపద్ధతిని అనుసరించడమే మంచింది.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1, ఆగస్టు 16 సెప్టెంబరు 14 మధ్యపుట్టినవారికి)

పరిస్థితులు మీకు అనుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తున్నా ఇదమిత్థంగా మీరు సాధించగలిగేది ఏమీలేకపోవచ్చు. మీరు తలపెట్టుకున్న ముఖ్యమైన కార్యక్రమాలు కొన్ని ఏదోరీతిగా అయినా పరతాయి. ఈ వారమంతా మీరు శ్రమించి పనిచేసుకుండడం మీ ఆరోగ్యంలో కొంత లోపాన్ని కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి మీకి వారంలో సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ఉద్యోగాలలో మార్పులకై సయత్నించడానికిది అనువైన సమయంకాదు. వృత్తులలో, వ్యాపారంలో ఏవో కొత్త సమస్యలు ఎదురౌతూ ఉంటాయి. వాటిని పరిష్కరించడంలోనే మీ కాలం చాలామటుకు గడచిపోతుంది.

కన్య

(ఉత్తర 2, 3, 4, హస్త, చిత్త సెప్టెంబరు 15 అక్టోబరు 14 మధ్య పుటినవారికి)

పతి విషయంలోనూ మీరు ముందూ వెనుకా ఆలోచించుకొనకనిదే ఎటి నిర్ణయానికి రారాదు. కొన్ని సందర్భాలలో మీ మిత్రులే మిమ్మల్ని అపార్థంచేసుకొనే అవకాశాలు ఏర్పడతాయి. ప్రయాణాలు లాభదాయకమే అవుతాయి. కాని మధ్యలో కొన్ని ప్రమాద పరిస్థితులు ఏర్పడే సూచనలు లేకపోలేదు. వాహనాలు నడిపేవారు ఏమాత్రము ఏమరపాటుతో వ్యవహరించరాదు. ఆర్థికపరిస్థితి మీకు సంతృప్తినియగలదిగానే ఉంటుంది. అయితే మీచేతికి అందిన డబ్బు చాలాభాగం మీరు ముందుగా నిర్ణయించుకొనని విషయాలకే ఖర్చైపోవడం మీకు కొంత బాధ కలిగిస్తుంది. మీ ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం.

తుల

(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3 అక్టోబర్ 15-నవంబర్ 14మధ్యపుట్టినవారికి)

రెండు మూడు నెలలుగా వాయిదా పడుతున్న ముఖ్యసమస్యలు ఈవారంలో పరిష్కారం అయి వీలున్నది. తలపెట్టిన తలంపుగా మీకు పరిచయమైన వ్యక్తులు మీకు చేసే సహాయం నిజంగా మీకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. నిరుద్యోగులుగా ఉన్నవారు తమకు నచ్చిన ఉద్యోగాన్నో, వృత్తినో చేపట్టే వీలున్నది. వ్యాపారం మూడు పూవులు, ఆరుకాయలుగా సాగిపోతుంది. ఈవారమంతా ఏదోరీతిగా మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతూనే ఉంటుంది. స్థిరాస్తి సంపాదన పయత్నాలు నెగవేరుతాయి. కోర్టు వ్యవహారాలకూడా మీకు అనుకూలంగా పరిష్కారం కాగలవు. శనివారాలలో మీకు శుభవార్తలందే వీలున్నది.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ నవంబరు 15 డిసెంబరు 14 మధ్య పుటినవారికి)

మీ ఆర్థిక పరిస్థితి ఈ వారంలో మీకు తప్పక సంతృప్తినియగలుతుంది. మంగళ బుధ వారాలలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. మీ కుటుంబమందలి వ్యక్తులకై మీరు విలువైన వస్తువులను కొనుగోలుచేస్తారు. మీ వృత్తి వ్యాపారాలలో అభివృద్ధికరమైన మార్పులు అగుగుతాయి. సాహిత్య కళారంగాలలో మీ అభిరుచికి తగిన పరిగణన లభిస్తుంది. విందులలో వినోదాలలో పాల్గొంటారు. మీరీ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలాభాగం విజయవంతం అవుతాయనే తప్పవచ్చు. గురు శుక్రవారాలలో మాత్రం ప్రయాణం లాభదాయకంకాదు. ధన పుష్టి సూచనలున్నాయి. ఆరోగ్యం విషయంలో కూడా శ్రద్ధ అవసరం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 డిసెంబరు 15 జనవరి 13 మధ్యపుట్టినవారికి)

పెద్దబరువు, బాధ్యతలేవీ పస్తుతం మీపైన వేసుకోనడం మంచిది కాదు. పరిస్థితులు మీకు తప్పక అనుకూలిస్తాయని మీకు విశ్వాసం ఉన్నా తొందరపాటుగా అదినపు భారాలు వహించడానికి హామీఇవ్వడం తగదు. మీకు ఎంతగానో తోడ్పడతాడనుకున్న మీ మిత్రులు సకాలంలో మీకు సహాయం అందజేయలేక పోవాలు. మీ ఆర్థిక పరిస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తినే మాత్రమే అందజేయగల్గుతుంది. ఖర్చులు చాలా హెచ్చుగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలలో రాజీపద్ధతిని అనుసరించడమే ఉచితం. వృత్తులు వ్యాపారాలలో ఏవో సమస్యలు ఎదురౌతూనే ఉంటాయి. ఆరోగ్య పరిస్థితికూడా అంతగా బాగుండకపోవచ్చు.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4 శ్రవణం, ధనిష్ఠ 1, 2 జనవరి 14 ఫిబ్రవరి 14 మధ్యపుటినవారికి)

మీకు అనవసరమైన పనులలో కాలం గడపకోవడంవల్ల కొరవిలో తలగోక్కున్నట్లవుతుంది. నిర్ణయమైనంత వరకూ అన్ని విషయాలలోనూ ముఖ్యంగా ఉండడమే మీకు ప్రయోజనాన్ని కలుగజేసుంది. పనులలో మీరుతలపెట్టుకున్న కార్యక్రమాలకు ఏవైపునుండి తగు పోత్సాహం లభించదు. మీకు సహాయపడతానని మీరు విశ్వసించిన వ్యక్తులు సకాలంలో మీకు అందుబాటులో లేకపోతారు. నిర్విరామంగా పనిచేయడం ఉండడంవల్ల మీ ఆరోగ్యలో లోపంకలిగే సూచనలున్నాయి. ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా ఉండదు. ఖర్చులు చాలా హెచ్చుగా ఉంటాయి. ప్రయాణాలు లాభదాయకం కాకపోవచ్చు. వాహనాలు నడపడంలో ఏ మాత్రము తొందరపాటు పనికిరాదు.

కుంభం

(ధనిష్ఠ 3, 4 శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 ఫిబ్రవరి 15 మార్చి 14 మధ్యపుట్టినవారికి)

మీవారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా సాధ్యమైనంత వరకూ వాటిని వాయిదావేయడమే మంచిది. పనులలో మీకు అనుకూలమైన పరిస్థితులు చాలా అరుదుగా కానవస్తాయి. ఏవో చిన్న చిన్న విషయాలలోనే మీ సన్నిహితులతో తగాదాలుఏర్పడే సూచనలున్నాయి. ఉద్యోగాలలో ఉన్నవారు తమ పై అధికారుల నుండి మాటలుపడుతూ ఎంతో జాగ్రత్తగా మెలగవలసి యుంటుంది. ఆర్థిక పరిస్థితి ఈవారంలో మీ కేమాత్రమూ సంతృప్తినియలేకపోవచ్చు. మీకు డబ్బు అప్పుగా ఇచ్చినవారు మీపై ఒత్తిడి చేసారు. ఏదోరీతిగా డబ్బు నష్టంకూడా జరగవచ్చు. ఆరోగ్యం అంతగా సంతృప్తినియకూడదు.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి మార్చి 15-ఏప్రిల్ 14 మధ్య పుట్టినవారికి)

ఉద్యోగాలలో అభివృద్ధికై చేసున్న ప్రయత్నాలు పోమ మంగళవారాలలో అనుకూల ఫలితాలనిస్తాయి. నిరుద్యోగులుగా ఉన్నవారు ఎదో ఒక ఉద్యోగంలో చేరిపోయే వీలున్నది. మీరు తలపెట్టుకున్న ముఖ్యమైన పనులన్నీ విజయవంతం అవుతాయనే తెప్పవచ్చు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. కోర్టు వ్యవహారాలలో మాత్రం రాజీపద్ధతిని అనుసరించడమే ఉచితం. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనే అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. ఆర్థిక పరిస్థితి కూడా సంతృప్తినీయ గలదిగానే ఉంటుంది. ప్రయాణాలు ఉత్సాహకరంగానూ ఉంటాయి.

HMV

101 తెలుగు సినీ గీతార్థులు
పుంటసాల భగవదీత
గుడ్డి సౌండ్ అండ్ మ్యూజిక్
సూపర్ బజార్ లోపల
నాంపల్లి, హైదరాబాదు
పతిఆదివారం మాపాపు తెరవివుంచబడును

ఆంధ్ర పదేశ్ ప్రభుత్వము
సర్వే అండ్ లాండ్ రికార్డు డివార్టుమెంట్
మెండరు ప్రకటన

మెదక్ జిల్లా సంగారెడ్డి తాలూకాలోగల గ్రామాలకు కమార్కేషన్ రాళ్ళను సరఫరాచేయుటకు సీలువేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరును అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వే పేరిట రిజిస్టర్డు పోస్టు ఎక్నాలెడ్జుమెంట్ డ్యూతో 31-8-74 వ తేది సాయం తం. 5.00 గంటలోగా చేరునట్లు పంపాలి. టెండరు అదేరోజున ఈ కార్యాలయంలో సాయం తం 5.00 గంటలకు ఎదుట సంతకం చేసిన వారిచే తెరువబడును.

టెండరు నిబంధనలు మరియు మెటీరియల్ స్పెసిఫికేషన్లను ఉచితంగా దిగువ సంతకం చేసిన వారి కార్యాలయమునుండి పొందవచ్చును.

గులామ్ అహమ్మద్ ఖాన్
అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వే
టపాల్ పార్టీ
హైదరాబాదు

టపాల్ పార్టీ
నెం 8-5-41
ఎడెన్ బాగ్, హైదరాబాదు.

DIPR & T: 448/74

ఆభరణాల వేలం

నేడే ఉదయం 10-30 గంటలకు
సికింద్రాబాదు సరోజినీదేవి రోడ్డులోగల
పెర్సీస్ హోటల్ లో

మేలైన పగడాలు, మరకతములు, ముత్యాలు మరియు రాళ్ళు పూర్తిస్థాయిలోవున్న ఆభరణాలు, నెక్లెసులు, గాజులు, బ్రాస్‌లెట్స్, చెవిదుద్దులు, ఉంగరాలు, ముక్కు పుడకలు, వడ్డాణాలు, ముత్యాల హారాలు మరియు వివిధ ఇతర వస్తువులు

గమనిక: 1. నేడు ఉదయం 9-30 గంటలకు ఆభరణాలను తనిఖీ చేసుకోవచ్చును
2. కొన్నవి చెల్లింపు షరతుపై లేదా 25% కొన్నవి డిపాజిట్ పై మాత్రమే పాలౌతాయి.
సేల్స్ టాక్ అదనం.

మోహన్ బ్రదర్స్ రిజిస్టర్డ్ ఆక్షనీర్స్

HAB DAB

హాబ్ డబ్
(ఆలిండియా రిజిస్టరు నెం. 409)

పిల్లల దగ్గు, కడుపు నొప్పి, మలబద్ధకము, రొమ్ము నొప్పి మరియు అనేక రోగములకు 41 సం॥ నుండి హైదరాబాదు దక్కనులో 16 జిల్లాలలో వాడుకలో నున్నది. ఈమందు ప్రతి మెడికల్ షాపులో మరియు అన్నిచోట్లదొరుకును. ధర 0-45 పైసలు.

హాబ్ డబ్ కం,
దేశీ వాతావరణ అబ్దుల్ అయూం వీధి
మోజంజాహి మార్కెట్, హైదరాబాద్-1,
ఆం. ప. ఫోన్ నెం. 41964
(IZRA)

మంత్రికి అధికారులు చీటీలు అందించడంపై అసెంబ్లీలో విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17

దేవాదాయశాఖమంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజుకు అధికారులు విధాన సభలో 'సమాధానాలనేర్పుతున్నారని' ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా నిరసన తెలిపారు.

వి. శ్రీకృష్ణ కమ్యూనిస్టువేసిన ప్రశ్నకు దేవాదాయశాఖ మంత్రి సూర్యనారాయణరాజు తొలుత సమాధానమిస్తూ విశాఖపట్టణంజిల్లా గజపతి నగరంలోని దేవాలయం మరమ్మతుకై తిరుపతి దేవస్థానం ముప్పదివేల రూపాయలను దేవాలయాల కమిటీ అధ్యక్షునికి ఇచ్చిందని ఆ కమిటీ కోశాధికారికి ఇవ్వలేదని ఆముత్యాన్ని అధ్యక్షులు వ్యాపారంలో పెట్టారని తెలిపారు.

తత్పశ్చాత్ ఒక అధికారి మంత్రికి ఒక చీటీ అందించారు. అది చదివిన తర్వాత మంత్రి వివరణ దేస్తూ అధ్యక్షులు ఆ సొమ్మును వడ్డీతో సహా కొత్తగా ఎన్నికయిన కమిటీ అధ్యక్షునికి అందజేశారని తెలిపారు.

మంత్రి పరస్పర విరుద్ధమైన సమాధానాన్ని ఇచ్చారని అధికారులు ఆయనకు అదే పనిగా మాటలు అందిస్తున్నారని అధికారులు అందించిన చిట్టీల ఆధారంగా మంత్రి సమాధానం ఇవ్వడం సభాహక్కులకు భంగకరమని ఎ. శ్రీరాములు (పి.డి) అభ్యంతరాన్ని లేవదీశారు.

తాము అనుబంధ ప్రశ్నలను అడిగేలేదని అందువల్ల అధికారులనుండి సమాధానం పొందడం తప్పు కాదని తమ చర్యను మంత్రి సమర్థించుకున్నారు. మంత్రి వక్రబుద్ధి కావున ప్రతిపక్షాలు ఆయనను బలిస్తున్నాయని ఈ విషయమై స్పీకర్ తమ అభిప్రాయాన్ని తెలియ చేయాలని సి. పి. ఐ. కోరారు. ఇంకా కోరారు.

నిజాననభ వచ్చే సమాధానం ప్రారంభ మయ్యేనాటికి మంత్రి ముదుసలి తనాన్ని అరికట్టించి పగపుష్టమైన రాజాలని స్పీకర్ అంటీచారు.

తత్పశ్చాత్ ప్రశ్నోత్తరాలు ఆయుర్వేద మందులను వాడాలని ఎన్. శ్రీనివాసులు (జడ్ ఎస్ డి.ఎఫ్) సలహా ఇచ్చారు.

అనుబంధ ప్రశ్న వేయగా ఆయన తెప్పించిన గత్తపుధువ లేహ్యాన్ని వాడలేదు కావున పూర్తి సమాధానాన్ని ఇవ్వలేమని మంత్రి సమాధానమిచ్చారు.

ఉక్కుఫ్యాక్టరీ స్థాపనవల్ల నిర్వాసితులైన వారికి ప్రత్యేకవాడ నిర్మాణం

పునరావాస వ్యయాన్ని కేంద్రం పూర్తిగా భరిస్తుందని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17

విశాఖపట్నంలోఉక్కుఫ్యాక్టరీనిర్మాణం కోసం భూములను ప్రభుత్వం స్వాధీనపరచుకొన్నందున నిర్వాసితులైన వారికి పునరావాసం కల్పించడానికై ప్రత్యేకంగా ఒక వాడను నిర్మించనున్నట్లు రాష్ట్ర విధాన సభలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. జనార్దన్ రెడ్డి నిన్న చెప్పారు.

శ్రీ పి. సన్యాసిరావు ప్రశ్నకు మంత్రి జవాబు చెబుతూ, విశాఖపట్నం ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం కోసం 6001 ఎకరాలు కాలనీ నిర్మాణానికి 4860 ఎకరాల స్థలాన్ని సేకరించవలసి ఉందని తెలిపారు. అందులో 5700 ఎకరాల మేరకు స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం పదే, ఆరు నెలాఖరులోగా ఉక్కు ఫ్యాక్టరీ అధికారులకు అప్పగిస్తుంది.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం వర్తమాన సంవత్సరంలో రెండు కోట్ల రూపాయలు కేటాయించినదనీ ఆ కేటాయింపును ఏడుకోట్ల రూపాయలకు హెచ్చించాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసినదని శ్రీ జనార్దన్ చెప్పారు.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికై ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములకు ఇంతవరకు 127 కోట్ల రూపాయల పరిహారం చెల్లించారు. మరి కొందరికి పరిహారం చెల్లించడంకోసం కేంద్ర ప్రభుత్వం ఇదివరకు 41 లక్షల 17 వేల రూపాయలు మంజూరు చేసినదని మంత్రి తెలిపారు.

ఉక్కు ఫ్యాక్టరీకి ఉద్యోగులు రిక్రూట్ మెంటులో నిర్వాసితులకు పాధాన్యం ఇస్తారని శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ అనుబంధ ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. నిర్వాసితులకు సాగుచేసుకునే భూములను కేటాయించడం సాధ్యంకాదని. అయితే వారికి ఇతర సదుపాయాలన్నీ సమకూరుస్తామని శ్రీ జనార్దన్ చెప్పారు.

మరో అనుబంధ ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు జోక్యం చేసుకుని సమాధానం చెబుతూ, నిర్వాసితుల పునరావాస వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తి భరిస్తుందనీ శ్రీమాగిలోటలో పునరావాస వ్యయాన్ని కేంద్రమే భరించినదని తెలిపారు.

ప్రభుత్వం స్వాధీనపరచుకున్న భూములకు 1966 సంవత్సరం నాటి మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లిస్తున్నారనీ, బిడబ్ల్యు-అమెరికన్ సంస్థ అదే సిఫార్సు చేసినదని శ్రీ జనార్దన్ రెడ్డి తెప్పారు.

తుతుగూడం కర్మాగారం, పాడిపరిశ్రమ కేంద్రం కోసం స్వాధీనం చేసుకున్న భూములకు, ఎక్కువ రేటుపై పరిహారం ఎందుకు చెల్లించారని ప్రశ్నించగా, ఆ పథకాల కింద స్థలసేకరణకోసం వేర్వేరు తేదీలలో చర్యలు ప్రారంభించారని మంత్రి జవాబు చెప్పారు.

పూనాలో మహారాష్ట్ర గవర్నర్ ఘెరావ్

పూనా, ఆగస్టు 17 పి.టి.ఐ

గవర్నర్ శ్రీ అలియావర్ జంగ్‌ను ఘెరావ్ చేయడానికి యత్నించినందుకు 50 మంది శివసేన కార్యకర్తలను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. కౌన్సిల్ హాలులో గవర్నర్ జెండా ఎగుర వేసిన వెంటనే ఈ కార్యకర్తలు ఆయనను ఘెరావ్ చేయడానికి యత్నించారు. విరు అకస్మాత్తుగా గవర్నర్‌ను చుట్టుముట్టడం పోలీసు అధికారులను దిగ్భ్రాంతులను చేసినది. గవర్నర్ మాత్రం గంభీరంగా నిలబడి పోయారు.

ఆరుగురు కలిసినవారు లేక అంతకంటే ఎక్కువ మంది ఈ ఉత్పాతాలు ఈ పాడావిడి ఎందుకని శివసేన నాయకుడు కాకాసాహెబ్ పశ్నించారు.

లారీ సర్వీసులు నడిపే ప్రతిపాదనపై ప్రభుత్వ పరిశీలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 17

లారీ సర్వీసులను నిర్వహించాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందనీ, ఇతర కొత్త బండ్లు దొరకడం కష్టంగా ఉన్నందువల్ల పస్తుతం లారీ సర్వీసులను నడపడం కష్టసాధ్యమనీ రవాణా శాఖ మంత్రి శ్రీ పోక్కా రావు నిన్న విధాన సభలో చెప్పారు.

ఈ లారీ సర్వీసులను రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థనా నడపాలా లేక మరో సంస్థను ఏర్పాటు చేయాలా అనే విషయం కూడా నిర్ణయం కాలేదని ఆయన శ్రీ శ్రీనివాసులురెడ్డి ప్రశ్నకు సమాధానంగా వివరించారు.

వైద్యకళాశాలలలో అక్రమ ప్రవేశాలపై ఐ. జి. పి. దర్యాప్తు

నివేదిక/ అందినమీదట తగిన చర్యకు అసెంబ్లీలో మంత్రి హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17

పెద్దలు కులాలకు చెందిన వారమని తెలిపి దొంగసర్టిఫికేట్లుఆధారంగాకొందరు అభ్యర్థులు ఎం. బి. బి. ఎస్. కోర్సులో ప్రవేశంపొందారని గత జనవరిలో ఫిర్యాదు అందిన మీదట, దర్యాప్తు జరిపి, నివేదిక సమర్పించవలసినదిగా పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినది.

శ్రీమతి కె. ఈశ్వరీబాయి సభాకార్యక్రమ నియమావళిలోని 341వ నిబంధన కింద ఇచ్చిన నోటీసుకు సమాధానంగా నిన్న విధాన సభలో ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు ప్రకటనచేస్తూ పైవిధంగా చెప్పారు. దొంగసర్టిఫికేట్ల ఆధారంగా వైద్య కళాశాలలో ప్రవేశం పొందిన వారిపై కఠిన చర్యలైతీసుకుంటారని, సాధ్యమైనంత త్వరగా వారిపై చర్య తీసుకుంటారని మంత్రి చెప్పారు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ నివేదికకై ప్రభుత్వం నిరీక్షిస్తున్నదని చెప్పారు.

శ్రీమతి ఈశ్వరీబాయి ఈ విషయమై గత జనవరిలో ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారని శ్రీ రాజమల్లు తెలిపారు.

కులాల విషయంలోఅభ్యర్థుల సర్టిఫికేట్లు సమర్పించిన వారిని శిక్షించాలని ప్రభుత్వం గత సంవత్సరం ఇతర్వులు జారీ చేసినదని మంత్రి సభవారికి గుర్తుచేశారు. తప్పుడు సర్టిఫికేట్ల ఆధారంగా ప్రవేశం పొందినట్లు రుజువు అయితే, అట్టి విద్యార్థులను కళాశాలనుండి బర్తరఫ్ చేయాలని వైద్యశాఖ డైరెక్టరేట్కు, వైద్యకళాశాలల ప్రిన్సిపాళ్లకు గత జూన్‌లో ఆదేశాలు జారీ చేసినట్లు కూడా శ్రీ రాజమల్లు తెలిపారు.

అంతకుముందు శ్రీమతి ఈశ్వరీబాయి మాట్లాడుతూ దొంగసర్టిఫికేట్ల ఆధారంగా వైద్య కళాశాలల్లో ప్రవేశం పొందినట్లు చెబుతున్న కొందరి పేరు ఉదహరించి, వారిపై చర్యతీసుకోవాలని కోరారు. ఈ అక్రమాలు సాగడంవల్ల అసలు షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు వైద్యకళాశాలల్లో ప్రవేశం లభించడం లేదని ఆమె విన్నవించారు.

ఎమ్. లిట్ కోర్సులలో ప్రవేశానికి గడువు పొడిగింపు

హైదరాబాద్ ఆగస్టు 17

ఎమ్ లిట్ కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు పెట్టుకోడానికి ఈ నెల 20వ తేదీ వరకు గడువు పొడిగించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో ఈ విషయం తెలియజేస్తూ, పి హెచ్.డి కోసం దరఖాస్తుల పెట్టుకోడానికి మాత్రం గడువును ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు.

ధర్మవిజయం

మన జాతీయజీవనం మంచి పౌరులుగా తీర్చి తిదాలంటే, నిరుద్యోగుల యిక్కట్లు గట్టెక్కాలంటే, ఆదర్శంతో జీవితాలు పోకుండా ఉండాలంటే, చదవండి ధర్మవిజయం లేక సాహిత్యం! పైసా ఖర్చులేకుండా ఉచితంగా తెప్పించుకుంటే 50 వేలకు పైగా సభ్యులున్నారు. మన గవర్నర్, మంత్రులు అంతా మెచ్చుకొన్న పథకం ఉచిత పత్రికలకు నేడే వ్రాయండి

పి. బి. 1654, సికింద్రాబాద్ - 500003.

(Kuch)

వివాహం

రంపాపేట గ్రామానికి చెందిన శ్రీ సామ వరసింహారెడ్డి పద్మ పుత్రిక చిరంజీవి సుమతికి నరసింహారెడ్డి సి నరసింహారెడ్డితో రంపాపేటలో వివాహం జరిగినది.

శాసన సభ్యులు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి, తెలంగాణా ప్రజాసమితి నాయకులు శ్రీ టి. సత్యనారాయణరెడ్డి, సంతపూడి రమణీరావు, పోషలేను నాయకుడు శ్రీ నాయిని నరసింహారెడ్డి తదితరుల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad Managing Editor and Publisher K. R. Nanda (2001), L.M.E.E. Editor Gora Sastry.